

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | సోమవారం 04-08-2025 | సంపుటి - 24 | సంచిక - 90 | రూ : 4 | పేజీలు: 8


## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మెగాస్టార్ చిరంజీవి

### హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో జరిగిన సమావేశం

- మర్యాదపూర్వక భేటీ అని సీఎం కార్యాలయం వెల్లడి
- భేటీ వీడియోను 'ఎక్స్'లో పోస్ట్ చేసిన సీఎంఓ
- తెలుగు సినీ కార్మికుల ఫెడరేషన్ సమ్మె పిలుపు నేపథ్యంలో ప్రాధాన్యత
- పరిశ్రమ సమస్యలపై చర్చించారనే ఊహాగానాలు



2లో

## ఏఐతో కొన్ని ఉద్యోగాలకు ముప్పు తప్పదు

## బిల్ గేట్స్ కీలక విశ్లేషణ






- సాధారణ కోడింగ్, టెలిసేల్స్ పనులను ఏఐ చేయగలదని తెలిపిన బిల్ గేట్స్
- సంక్లిష్టమైన కోడింగ్ సవాళ్లను అధిగమించడానికి ఇంకా సమయం పడుతుందని వెల్లడి
- పారాలీగల్స్, ఎంట్రీ-లెవల్ అకౌంటెంట్ల వంటి ఉద్యోగాలకు ముప్పు తప్పదని అంచనా
- ఏఐ పురోగతి వేగం తనను చాలా ఆశ్చర్యపరిచిందని ఆయన వ్యాఖ్య

2లో



## స్మార్ట్ ఫోన్ ఎగుమతుల్లో భారత్ ప్రభంజనం

- ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో భారీ వృద్ధి
- గతేడాదితో పోలిస్తే 58 శాతం పెరిగి 7.72 బిలియన్ డాలర్లకు చేరిక
- మొత్తం ఎగుమతుల్లో సింహభాగం యాపిల్ ఐఫోన్లదే
- దాదాపు 78 శాతం వాటాతో యాపిల్ హవా
- పీఎల్ఐ పథకం విజయంతో స్థానిక తయారీకి ఊతం
- భారత్ నుంచి ఎగుమతయ్యే వస్తువుల్లో స్మార్ట్‌ఫోన్లు టాప్

2లో

## 24 ఏళ్ల కుర్రాడి కోసం జుకర్‌బర్గ్ పట్టు...

## ఆఫర్‌ను రెట్టింపు చేసిన మెటా!

### 24 ఏళ్ల ఏఐ పరిశోధకుడు మాట్ డీట్కేకు మెటా భారీ ఆఫర్

- మొదట ఇచ్చిన 125 మిలియన్ డాలర్ల ఆఫర్‌ను తిరస్కరణ
- రంగంలోకి దిగి ఆఫర్‌ను రెట్టింపు చేసిన సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్
- పీహెచ్‌డీ మధ్యలోనే ఆపేసి పరిశోధనల్లోకి వచ్చిన డీట్కే
- సొంతంగా స్టార్టప్ స్థాపించి నిధులు సమీకరించిన యువకుడు
- ఏఐ నిపుణుల కోసం కంపెనీల మధ్య తీవ్ర పోటీకి నిదర్శనం





2లో



## టాలీవుడ్‌లో సమ్మె సైరన్..

- రేపటి నుంచి నిలిచిపోనున్న షూటింగ్‌లు!
- వేతనాలు 30 శాతం పెంచాలని సినీ కార్మికుల ఫెడరేషన్ డిమాండ్
- పెంచిన జీతాలు రోజువారీగా చెల్లించాలని మరో షరతు
- ఐదేళ్లుగా వేతనాలు పెంచలేదని కార్మికుల ఆరోపణ
- నిర్మాతలతో చర్చలు విఫలమవడంతో సమ్మె నిర్ణయం
- ప్రముఖ సినిమాల చిత్రీకరణపై తీవ్ర ప్రభావం

2లో

## బాపట్ల జిల్లా క్వారీ ప్రమాదంపై

## సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి



2లో

- బాపట్ల జిల్లా బల్లికురవ క్వారీలో ఘోర ప్రమాదం
- పనిచేస్తుండగా కూలిన రాళ్లు.. కార్మికులు దుర్మరణం
- ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలు
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం
- ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని అధికారులకు సూచన



2లో

## 35 కీలక ఔషధాల ధరలు తగ్గించిన కేంద్రం

- సామాన్యులకు భారీ ఊరట.. బీపీ, షుగర్ మందులు ఇకపై చౌక
- నొప్పి నివారణ, యాంటీబయాటిక్ మందులు కూడా చౌక
- కొత్త ధరల జాబితాను దుకాణాల్లో ప్రదర్శించాలని ఆదేశం
- అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలని ప్రభుత్వ హెచ్చరిక
- దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఊరటనిచ్చే నిర్ణయం

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మెగాస్టార్ చిరంజీవి

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ఈ భేటీ జరిగింది. చిరంజీవి మర్యాదపూర్వకంగా సీఎంతో సమావేశమై మాట్లాడారంటూ సీఎంఓ కార్యాలయం ఈ భేటీకి సంబంధించిన వీడియోను 'ఎక్స్' ప్లాట్‌ఫామ్‌లో పోస్టు చేసింది. కాగా, చిత్ర పరిశ్రమలోని సమస్యలపై చర్చించేందుకు సీఎం రేవంత్ రెడ్డిని చిరంజీవి కలిశారనే ప్రచారం జరుగుతోంది. తాజాగా, తెలుగు సినీ కార్మికుల ఫెడరేషన్ సమ్మెకు పిలుపునిచ్చిన సమయంలో ఈ భేటీ జరగడం ప్రాధాన్యత సంతరించకుంది.

## 35 కీలక ఔషధాల ధరలు తగ్గించిన కేంద్రం

సామాన్యులకు, ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఊరట కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా 35 రకాల నిత్యావసర మందుల రిటైల్ ధరలను తగ్గిస్తున్నట్లు జాతీయ ఔషధ ధరల నియంత్రణ సంస్థ (ఎన్‌పీపీఏ) ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నిర్ణయంతో మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, అధిక రక్తపోటు, నొప్పి నివారణ, యాంటీబయాటిక్ వంటి కీలక ఔషధాల ధరలు గణనీయంగా తగ్గనున్నాయి.

**ఏయే మందుల ధరలు తగ్గాయి?**

ధరలు తగ్గించిన జాబితాలో ప్రముఖ ఫార్మా కంపెనీలు తయారుచేసే అనేక ముఖ్యమైన మందులు ఉన్నాయి. డాక్టర్ రెడ్డీస్ మార్కెటింగ్ చేస్తున్న ఏసెక్లోఫెనాక్, పారాసెటమాల్, ట్రిప్సిన్ కైమోట్రిప్సిన్ కాంబినేషన్ టాబ్లెట్ ధరను రూ. 13గా ఎన్‌పీపీఏ నిర్ధారించింది. ఇదే ఫార్ములేషన్‌తో క్యాడిలా ఫార్మాస్యూటికల్స్ విక్రయించే టాబ్లెట్ ధర రూ. 15.01గా నిర్ణయించారు. గుండె జబ్బులకు వాడే అటోర్‌వాస్టాటిన్ (40 ఎంజీ), క్లోపిడోగ్రెల్ (75 ఎంజీ) కలిగిన టాబ్లెట్ ధరను రూ. 25.61గా ఖరారు చేశారు. వీటితో పాటు విటమిన్ డి లోపానికి వాడే కోలికాల్సిఫెరాల్ చుక్కల మందు, చిన్న పిల్లలకు ఇచ్చే సెఫిక్సిమ్, పారాసెటమాల్ ఓరల్ సస్పెన్షన్, నొప్పి నివారణకు ఉపయోగించే డైక్లోఫెనాక్ ఇంజెక్షన్ (ఒక మిల్లీలీటర్‌కు రూ. 31.77) వంటివి కూడా ఈ జాబితాలో ఉన్నాయి.

**నిబంధనలు తప్పనిసరి**

కొత్తగా నిర్ణయించిన ధరల జాబితాను రిటైల్ వ్యాపారులు, డీలర్లు తమ దుకాణాల్లో స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని ఎన్‌పీపీఏ తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఈ ధరల కంటే ఎక్కువకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. నిబంధనలు ఉల్లంఘించిన వారి నుంచి అదనంగా వసూలు చేసిన మొత్తాన్ని వడ్డీతో సహా రాబట్టడంతో పాటు, డ్రగ్స్ (ధరల నియంత్రణ) ఆర్డర్ 2013, నిత్యావసర వస్తువుల చట్టం 1955 కింద చర్యలు తీసుకుంటారు. ఈ ధరలకు వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) అదనంగా ఉంటుందని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఔషధ తయారీ కంపెనీలు తమ కొత్త ధరల పట్టికను ఇంటిగ్రేటెడ్ ఫార్మాస్యూటికల్ డేటాబేస్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఐపీడీఎంఎస్) ద్వారా జారీ చేసి, ఆ సమాచారాన్ని ఎన్‌పీపీఏకి, రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్లకు సమర్పించాలని ఆదేశించారు. ఈ తాజా ఉత్తర్వులతో పాత ధరల ఉత్తర్వులు రద్దయినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

## 'కాళేశ్వరం' నిర్మాణ లోపాలను ప్రజల ముందుంచుతాం

* **'బనకచర్ల'పై ఎంతవరకైనా పోరాడతాం**
* **ముర్మూర్ ఎత్తిపోతల ప్రారంభోత్సవంలో మంత్రి ఉత్తమ్**



కరీంనగర్: కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ వాస్తవాలతో కూడిన నివేదికను ప్రభుత్వానికి అందజేసిందని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. నివేదికను మంత్రివర్గం ముందుంచి.. ప్రాజెక్టు నిర్మాణ లోపాలను ప్రజలకు తెలియజేస్తామన్నారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం వద్ద గోదావరిపై రూ.75 కోట్లతో నిర్మించిన ముర్మూర్ ఎత్తిపోతల పథకాన్ని ఆదివారం ఆయన మంత్రులు శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పొన్నం ప్రభాకర్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఉత్తమ్ మాట్లాడారు. ''ఏపీ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకునేందుకు ఎంతవరకైనా పోరాడతాం. సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి నేను పలుమార్లు చేసిన విజ్ఞప్తులు, అభ్యంతరాల మేరకే బనకచర్ల అనుమతులను సీడబ్ల్యూసీ, గోదావరి యాజమాన్య బోర్డు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ తిరస్కరించాయి. కొందరు కావాలనే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు తీసుకెళ్తున్నారు. త్వరలోనే తుమ్మిడిహెట్టి, ఇచ్చంపల్లి వద్ద ప్రాజెక్టులు నిర్మించి తెలంగాణ వాటాగా 968 టీఎంసీలను వినియోగించుకుంటాం. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునాదులు బలహీనంగా ఉండటం వల్లే నీటిని నిల్వ చేయలేదు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు మేలుచేసేలా పత్తిపాక ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపడతాం. దేశంలో ఎక్కడాలేనివిధంగా రాష్ట్ర జనాభాలో 84% మందికి సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో 89 లక్షల రేషన్‌కార్డులుండగా మేం అధికారంలోకి వచ్చాక కొత్తగా 8.64 లక్షల మందికి జారీచేశాం'' అని ఉత్తమ్ పేర్కొన్నారు. అనంతరం పెద్దపల్లి జిల్లా ధర్మారం, కరీంనగర్ జిల్లా షానగర్, కేశవపట్నంలలో రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమాలకు మంత్రులు హాజరయ్యారు. పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్యేలు విజయరమణారావు, మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**ఎస్కార్ట్ వాహనానికి ప్రమాదం**

మంత్రులు కరీంనగర్ నుంచి కేశవపట్నం వెళ్తుండగా కాన్వాయ్‌లోని ఎస్కార్ట్ వాహనం టైరు పగిలి, రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. ఈ క్రమంలో ద్విచక్రవాహనదారును ఢీకొనడంతో అతనికి స్వల్ప గాయాలయ్యాయి. ఎస్కార్ట్ వాహనంలో అందరూ సురక్షితంగా ఉన్నారు.

## బాపట్ల జిల్లా క్వారీ ప్రమాదంపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి

బాపట్ల జిల్లాలోని బల్లికురవ క్వారీలో ఘోర ప్రమాదం చోటుచేసుకుని కార్మికులు ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్వారీలో పనులు నిర్వహిస్తుండగా ఒక్కసారిగా రాళ్లు కూలిపడటంతో ఈ విషాదం జరిగింది. ఈ ఘటనలో పలువురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద వివరాలు తెలిసిన వెంటనే సీఎం చంద్రబాబు స్పందించారు. కార్మికులు మృతి చెందడం పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులతో మాట్లాడిన ఆయన, ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. గాయపడిన వారికి తక్షణమే అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను సీఎం ఆదేశించారు. అదే సమయంలో, ఈ ప్రమాదం జరగడానికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి, నివేదిక సమర్పించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## ఏఐతో కొన్ని ఉద్యోగాలకు ముప్పు తప్పదు

కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికత శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో, దాని ప్రభావంపై మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఆసక్తికరమైన విశ్లేషణ చేశారు. ఏఐ రాకతో పారాలీగల్స్, ఎంట్రీలెవల్ అకౌంటెంట్ల వంటి కొన్ని ఉద్యోగాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆయన అంగీకరించారు. అయితే, ఇదే సమయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఏఐ ఒక గొప్ప వరంగా మారుతుందని, అనేక రంగాల్లో ఉత్పాదకతను పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఏఐ సామర్థ్యాలపై మాట్లాడుతూ, టెలిసేల్స్, టెలి సపోర్ట్ వంటి పనులతో పాటు సాధారణ కోడింగ్ టాస్క్‌లను కూడా ఏఐ సమర్థవంతంగా నిర్వహించగలదని బిల్ గేట్స్ పేర్కొన్నారు. అయితే, అత్యంత సంక్లిష్టమైన కోడింగ్ సవాళ్లను ఎదుర్కొనే స్థాయికి ఏఐ ఇంకా చేరుకోలేదని స్పష్టం చేశారు. ఈ స్థాయికి చేరడానికి ఒకట్రెండు సంవత్సరాలు పడుతుందా లేక దశాబ్ద కాలం పడుతుందా అనే దానిపై నిపుణుల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయని ఆయన వివరించారు.ఏఐ పరిశోధనలో కనిపిస్తున్న వేగవంతమైన పురోగతి తనను ఆశ్చర్యపరిచిందని గేట్స్ తెలిపారు. ముఖ్యంగా అల్ప ఆదాయ దేశాలలో విద్య, వైద్యం, వ్యవసాయం వంటి కీలక రంగాల్లో ఉత్పాదకతను పెంచడానికి ఏఐకి అపారమైన అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సరైన పద్ధతిలో వినియోగిస్తే, ఏఐ మానవాళి అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. గతంలో పరిశ్రమల్లోకి రొబోటిక్ ఆర్మ్స్ వచ్చినప్పుడు బ్లూకాలర్ ఉద్యోగాలపై ఎలా ప్రభావం పడిందో, ఇప్పుడు ఏఐ రాకతో వైట్‌కాలర్ ఉద్యోగాలపై అలాంటి ప్రభావమే ఉంటుందని ఆయన పోల్చారు. ఈ మార్పులకు అనుగుణంగా ప్రపంచం సర్దుబాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

## 24 ఏళ్ల కుర్రాడి కోసం జుకర్‌బర్గ్ పట్టు.. ఆఫర్‌ను రెట్టింపు చేసిన మెటా!

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో ప్రతిభావంతుల కోసం టెక్ కంపెనీల మధ్య పోటీ ఏ స్థాయికి చేరిందో చెప్పడానికి ఈ ఘటనే నిదర్శనం. కేవలం 24 ఏళ్ల ఏఐ పరిశోధకుడి కోసం మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ స్వయంగా రంగంలోకి దిగడమే కాకుండా, ఆఫర్‌ను ఏకంగా రెట్టింపు చేశారు. మాట్ డీట్కే అనే ఈ యువ పరిశోధకుడికి మెటా సంస్థ సుమారు 250 మిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో సుమారు రూ. 2,085 కోట్లు) భారీ ప్యాకేజీని ఆఫర్ చేసినట్లు న్యూయార్క్ టైమ్స్ కథనం వెల్లడించింది. వివరాల్లోకి వెళ్తే, మెటా సంస్థ మొదట మాట్ డీట్కేకు 125 మిలియన్ డాలర్ల ప్యాకేజీని ప్రతిపాదించింది. అయితే, డీట్కే ఆ ఆఫర్‌ను తిరస్కరించాడు. దీంతో పట్టు వదలని మెటా, ఏకంగా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్‌ను రంగంలోకి దించింది. ఆయనే స్వయంగా డీట్కేతో సంప్రదింపులు జరిపి, ఆఫర్‌ను దాదాపు రెట్టింపు చేసి ఒప్పించినట్లు సమాచారం. ఈ ఒప్పందం ప్రకారం, మొదటి ఏడాదిలోనే డీట్కేకు 100 మిలియన్ డాలర్ల వరకు అందనుంది.

**ఎవరీ మాట్ డీట్కే?**

వాషింగ్టన్ విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్‌లో పీహెచ్‌డీ కోర్సును మధ్యలోనే వదిలేసిన మాట్ డీట్కే, పరిశోధనలపై తనకున్న ఆసక్తితో ముందుకు సాగాడు. 2022లో జరిగిన 'న్యూరిప్స్' కాన్ఫరెన్స్‌లో అతడు సమర్పించిన పరిశోధన పత్రానికి ఉత్తమ పేపర్ అవార్డు లభించడంతో పరిశ్రమ దృష్టిని ఆకర్షించాడు. ఆ తర్వాత సియాటిల్‌లోని అలెన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఏఐలో చేరి, టెక్స్ట్‌తో పాటు చిత్రాలు, ఆడియోను కూడా అర్థం చేసుకోగల 'మోల్మో' అనే చాట్‌బాట్ రూపకల్పనలో కీలక పాత్ర పోషించాడు. 2023 చివర్లో, డీట్కే 'వెర్సెప్ట్' పేరుతో తన సొంత స్టార్టప్‌ను ప్రారంభించాడు. కేవలం 10 మంది సిబ్బందితో నడుస్తున్న ఈ సంస్థ, గూగుల్ మాజీ సీఈఓ ఎరిక్ ష్మిత్ వంటి ప్రముఖుల నుంచి 16.5 మిలియన్ డాలర్ల నిధులను సమీకరించింది. ఏఐ రంగంలో నిపుణులకు లభిస్తున్న ప్రాధాన్యంపై ఎమ్ఐటీ ఆర్థికవేత్త డేవిడ్ ఆటర్ స్పందిస్తూ, "కంప్యూటర్ సైంటిస్టులకు ప్రొఫెషనల్ అథ్లెట్ల స్థాయిలో జీతాలు చెల్లిస్తున్న ఈ తరుణం, 'రివెంజ్ ఆఫ్ ది నెర్డ్స్'కు సరైన నిదర్శనం" అని వ్యాఖ్యానించారు. మెటా సంస్థ కేవలం ఏఐ నిపుణులను నియమించుకోవడానికే 1 బిలియన్ డాలర్లకు పైగా ఖర్చు చేస్తోందంటే ఈ రంగంలో పోటీ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

## స్మార్ట్ ఫోన్ ఎగుమతుల్లో భారత్ ప్రభంజనం

భారతదేశం నుంచి స్మార్ట్‌ఫోన్ల ఎగుమతులు సరికొత్త శిఖరాలకు చేరాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో (ఏప్రిల్-జూన్) దేశం నుంచి రికార్డు స్థాయిలో ఎగుమతులు నమోదైనట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఈ మూడు నెలల కాలంలోనే ఏకంగా 7.72 బిలియన్ డాలర్ల (దాదాపు రూ. 64,500 కోట్లు) విలువైన స్మార్ట్‌ఫోన్లు విదేశాలకు ఎగుమతి అయ్యాయి. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది 58 శాతం అధికం కావడం విశేషం. ఈ భారీ వృద్ధిలో టెక్ దిగ్గజం యాపిల్ కీలక పాత్ర పోషించింది. మొత్తం స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో దాదాపు 78 శాతం వాటా ఒక్క యాపిల్ సంస్థదే కావడం గమనార్హం. తన కాంట్రాక్ట్ తయారీదారుల ద్వారా యాపిల్ ఏకంగా 6 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లను భారత్ నుంచి ఎగుమతి చేసింది. గతేడాది ఇదే త్రైమాసికంతో పోల్చితే యాపిల్ ఎగుమతులు 82 శాతం పెరిగాయి. భారతదేశ స్మార్ట్‌ఫోన్ల ఎగుమతుల చరిత్రలో ఒక త్రైమాసికంలో ఇంతటి వృద్ధి నమోదు కావడం ఇదే తొలిసారి. కేంద్ర ప్రభుత్వం 2020లో ప్రవేశపెట్టిన ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం ఈ అద్భుతమైన ప్రగతికి ప్రధాన కారణంగా నిలుస్తోందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ పథకం ద్వారా దేశంలో స్థానిక తయారీ గణనీయంగా పెరిగింది. 2021 ఆర్థిక సంవత్సరంలో కేవలం 3.1 బిలియన్ డాలర్లుగా ఉన్న స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు, 2025 నాటికి 24.1 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇందులో 17.5 బిలియన్ డాలర్లు ఒక్క యాపిల్ వాటానే ఉంది. మొత్తంగా ఎలక్ట్రానిక్స్ రంగం కూడా పరుగులు పెడుతోంది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో దేశం నుంచి 12.4 బిలియన్ డాలర్ల విలువైన ఎలక్ట్రానిక్స్ వస్తువులు ఎగుమతి కాగా, ఇందులో స్మార్ట్‌ఫోన్ల వాటా 62 శాతానికి పెరిగింది. ఇది కేవలం అసెంబ్లింగ్ నుంచి విలువ ఆధారిత తయారీ వైపు భారత్ పయనిస్తోందనడానికి నిదర్శనమని నివేదికలు చెబుతున్నాయి. యాపిల్ తర్వాత శాంసంగ్ 12 శాతం వాటాతో రెండో స్థానంలో ఉండగా, డిక్సన్ టెక్నాలజీస్ అనుబంధ సంస్థ ప్యాడ్జెట్ ఎలక్ట్రానిక్స్ 175 మిలియన్ డాలర్ల విలువైన ఫోన్లను ఎగుమతి చేసింది. ఒకప్పుడు ఎగుమతుల జాబితాలో 167వ స్థానంలో ఉన్న స్మార్ట్‌ఫోన్లు, ఇప్పుడు దేశం నుంచి ఎగుమతి అయ్యే వస్తువుల్లో అగ్రస్థానానికి చేరి ప్రపంచ ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రంగా భారత్ స్థానాన్ని సుస్థిరం చేశాయి.

## టాలీవుడ్‌లో సమ్మె సైరన్.. రేపటి నుంచి నిలిచిపోనున్న షూటింగ్‌లు!




తెలుగు చలనచిత్ర పరిశ్రమలో మళ్లీ సమ్మె సైరన్ మోగింది. వేతనాల పెంపు కోసం సినీ కార్మికులు సమ్మెకు పిలుపునిచ్చారు. దీంతో సోమవారం నుంచి టాలీవుడ్‌లో అన్ని సినిమా షూటింగ్‌లు నిలిచిపోనున్నాయి. తమ డిమాండ్లు నెరవేర్చే వరకు విధులకు హాజరుకాబోమని తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ స్పష్టం చేసింది. ఫెడరేషన్ నాయకులు తమ ప్రధాన డిమాండ్లను మీడియా ముందుంచారు. కార్మికుల వేతనాలను తక్షణమే 30 శాతం పెంచాలని వారు కోరుతున్నారు. అంతేకాకుండా, పెంచిన వేతనాలను ఏ రోజుకు ఆ రోజే చెల్లించాలని మరో కీలకమైన షరతు విధించారు. ఈ నిబంధనలకు అంగీకరించిన నిర్మాతలకు చెందిన సినిమా పనుల్లో మాత్రమే తాము పాల్గొంటామని తేల్చిచెప్పారు. ఈ మేరకు ఇప్పటికే తెలుగు ఫిలిం ఛాంబర్ కు సమ్మె నోటీసు అందజేశారు. పెరిగిన నిత్యావసరాల ధరలతో ప్రస్తుత వేతనాలతో జీవించడం కష్టంగా మారిందని, అందుకే వేతనాల పెంపు తప్పనిసరి అని కార్మిక సంఘాల నేతలు చెబుతున్నారు. ఈ విషయంపై ఇప్పటికే పలు దఫాలుగా నిర్మాతలతో జరిపిన చర్చలు విఫలం కావడంతో సమ్మెకే మొగ్గు చూపినట్లు తెలిపారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో పలు భారీ బడ్జెట్ చిత్రాలతో పాటు అనేక సినిమాలు సెట్స్‌పై ఉన్నాయి. ఈ ఆకస్మిక సమ్మె కారణంగా షూటింగ్‌లతో పాటు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా ఆగిపోనున్నాయి. దీనివల్ల నిర్మాతలకు కోట్ల రూపాయల నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని సినీ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. సమస్య పరిష్కారానికి నిర్మాతల మండలి, ఫెడరేషన్ మధ్య త్వరలోనే చర్చలు జరిగే అవకాశం ఉంది.

## అతి త్వరలో భారత్ లో బుల్లెట్ రైలు... 2 గంటల్లోనే ముంబై నుంచి అహ్మదాబాద్ కు!

దేశ ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న బుల్లెట్ రైలు ప్రాజెక్ట్‌పై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. ముంబై అహ్మదాబాద్ మధ్య దేశంలోని మొట్టమొదటి బుల్లెట్ రైలు సేవలను అతి త్వరలోనే ప్రారంభిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ రైలు అందుబాటులోకి వస్తే, ఈ రెండు నగరాల మధ్య ప్రయాణ సమయం కేవలం 2 గంటల 7 నిమిషాలకు తగ్గిపోతుందని తెలిపారు. ఆయన ఇవాళ అయోధ్య ఎక్స్‌ప్రెస్, రేవా పుణె ఎక్స్‌ప్రెస్, జబల్‌పూర్‌రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ పనులు చాలా వేగంగా జరుగుతున్నాయని వివరించారు. ఈ రైలు గంటకు 320 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుందని పేర్కొన్నారు. ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ నుంచి గుజరాత్‌లోని వాపి, సూరత్, వడోదర, అహ్మదాబాద్ వంటి ప్రధాన నగరాలను కలుపుతూ 508 కిలోమీటర్ల పొడవైన హైస్పీడ్ రైల్ కారిడార్ నిర్మాణం జరుగుతోందని ఆయన తెలిపారు. గుజరాత్‌లో చేపట్టనున్న మరిన్ని రైల్వే ప్రాజెక్టుల గురించి కూడా అశ్విని వైష్ణవ్ ప్రస్తావించారు. పోర్‌బందర్‌రాజ్‌కోట్ మధ్య కొత్త రైలు, రణవావ్ స్టేషన్‌లో రూ.135 కోట్లతో కోచ్ మెయింటెనెన్స్ కేంద్రం, పోర్‌బందర్‌లో రైల్వే ఫ్లైఓవర్, రెండు గతి శక్తి కార్గో టెర్మినళ్లు వంటివి రానున్నాయని వెల్లడించారు. గత 11 ఏళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా 34,000 కిలోమీటర్ల మేర కొత్త



రైల్వే ట్రాకులు వేశామని, ఇది రోజుకు సగటున 12 కిలోమీటర్లతో సమానమని ఆయన గుర్తుచేశారు. రైళ్ల రాకపోకలను నిలిపివేయకుండానే 1,300 రైల్వే స్టేషన్లను ఆధునీకరించడం భారత రైల్వే చరిత్రలో అపూర్వమైన ఘట్టమని కొనియాడారు. వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ వంటి ఆధునిక రైళ్లను ప్రవేశపెట్టామని, తక్కువ ధర టిక్కెట్లతో అత్యాధునిక సౌకర్యాలున్న 8 అమృత్ భారత్ రైళ్లకు ప్రయాణికుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోందని ఆయన అన్నారు. గుజరాత్‌తో పాటు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో కూడా డబుల్ ఇంజన్ ప్రభుత్వాల సహకారంతో రైల్వే ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగుతున్నాయని అశ్విని వైష్ణవ్ వివరించారు.

# ఘనంగా ఫ్రెండ్ షిప్ డే వేడుకలు

* **కేక్ కటింగ్ తో సందడి చేసిన వ్యాపార వేత్తలు,**

ప్రజాస్ఫూర్తి, ఇల్లందు: ఇల్లందులో ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవ వేడుకలు ఈ సృష్టిలో రక్తసంబంధం లేకుండా మన కోసం ఆలోచించే బంధం ఏదైనా ఉంది అంటే అది స్నేహితుడు మాత్రమే అని చెప్పవచ్చు. అలాంటి స్నేహితుల దినోత్సవాన్ని వ్యాపారవేత్తలందరూ ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులోని మార్కెట్ సెంటర్ వద్ద ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఫ్రెండ్షిప్ డే వేడుకలు అత్యంత ఉత్సాహంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వ్యాపారవేత్తలు పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించడంతో కార్యక్రమం మరింత అందంగా మారింది. ఈ సందర్భంగా మహాసభ మండల, పట్టణ అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ స్నేహం ఒక విశిష్టమైన బంధం దీనికి ధనిక, పేద అనే తేడా ఉండదు అన్నారు. కుల, మత భేదాలను పట్టించుకోదన్నారు. బంధుత్వాన్ని మించినది స్నేహిత బంధం అని పేర్కొన్నారు. అలాగే ఒకరినొకరు కరచలనం చేసుకుంటూ ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్రెండ్షిప్ బ్యాండ్స్ కట్టుకున్నారు.అనంతరం ఇల్లందు పోలీస్ స్టేషన్‌లో నూతనంగా ఎస్‌హెచ్ఓ గా బాధ్యతలు స్వీకరించిన తాటిపాముల సురేష్ కుమార్ గౌడ్‌ను ఆర్యవైశ్య మహాసభ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అలాగే పూల మొక్కను బహుమతిగా అందించి ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ



జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నాగేశ్ కుమార్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, కండె రమేష్, నరేంద్రుల అను, సైఫా రాజశేఖర్, తాటిపల్లి సుబ్బారావు, యెలుగూరి మధుబాబు, గందె సురేష్, కొప్పురావూరి భాస్కర్ రావు, చందా భద్రం, రాచర్ల వెంకటేశ్వర్లు, తేలుకుంట్ల రజినీకాంత్, గౌరిశెట్టి నగేష్, ఆకుల సతీష్, ఓరుగంటి పవన్, భోనగిరి రవి కిరణ్, నాగరాజు,యెలుగూరి సతీష్ కుమార్,సైఫా శ్రీనివాస్, తాటిపల్లి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయంలో కార్పొరేటర్లు ప్రత్యేక పూజలు

జీడిమెట్ల, (ప్రజాస్ఫూర్తి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్ నగర్ డివిజన్ లో గల పోచమ్మ ఆలయంలో ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి, జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్, సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ లు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోలె శ్రీకాంత్, సీనియర్ నాయకులు బలరాం రెడ్డి , భాస్కర్ ముదిరాజ్, పోచమ్మ టెంపుల్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

* **బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్**



జీడిమెట్ల, (ప్రజాస్ఫూర్తి) : కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి సినీ ప్లానెట్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన "శ్వేతా శుభం అపార్ట్మెంట్స్" ముఖద్వారం ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమం శుభసూచకంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా చెట్టును నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కొంపల్లి మున్సిపాలిటీలో ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలనీలలో భూగర్భ డ్రైనేజీ, రోడ్డు, తాగునీటి సదుపాయాలను కల్పించామని అ న్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, శ్వేతా శుభం సొసైటీ చైర్మన్ సృజన్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుమన్ గార్లపాటి, కోశాధికారి శివారెడ్డి , డైరెక్టర్లు, అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

* **బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్**





జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. చింతల్ డివిజన్ శ్రీసాయి నగర్ లో అభయాంజనేయ స్వామి ఆలయ తృతీయ వార్షిక మహోత్సవం ఆదివారం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరిక కోర్కెలు నెరవేరుస్తూ అభయాన్నిచ్చే దైవం ఆంజనేయ స్వామి అని, అంజనీ పుత్రుడి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీసాయి నగర్ కాలనీ వాసులు కర్నెకంటి లక్ష్మణ్, కర్నెకంటి మల్లేష్, కళ్యాణ్ రావు పాటిల్, చిరంజీవి, బాలాజీ, సుబ్రమణ్యం, రమేష్ రెడ్డి, నాయకులు బసవ రాజు, కెపి.వెంకటేష్, శేఖర్ రావు, వరప్రసాద్, డేగ రాము, సాంబయ్య, మురళీ, శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, సామ్రాట్, పంగ రాజు, మెహరున్నిసా బేగం తదితరులు పాల్గొన్నారు.




## భద్రతా నిబంధనలు ఉల్లంఘించడాన్ని తక్షణమే నిలిపివేయాలి

* **ఎబీకెఎంఎస్ కార్యదర్శి,జేబీసీసీఐ సభ్యులు పి. మాధవ నాయక్**

ప్రజాస్ఫూర్తి, ఇల్లందు : భద్రతా నిబంధనలు ఉల్లంఘించడాన్ని తక్షణమే నిలిపివేయాలని ఎబీకెఎంఎస్ కార్యదర్శి,జేబీసీసీఐ సభ్యులు పి. మాధవ నాయక్ అన్నారు. ఆదివారం ఇల్లందు ఏరియాలోని కోయగూడెం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం (ఎబికెఎంఎస్ - బీఎంఎస్ అనుబంధం) ఆధ్వర్యంలో ఒక ముఖ్య ద్వారా సమావేశం నిర్వహించారు. ఏరియా కార్యదర్శి పి. లీలకృష్ణ అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి ఆయనతో పాటు చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ , స్టాండర్డైజేషన్ కమిటీ సభ్యులు టీఎస్ పవన్ కుమార్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పి. మాధవ నాయక్ మాట్లాడుతూ కార్మికుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే అసురక్షిత మైనింగ్ విధానాలు, పర్యావరణానికి హానికరమైన విచక్షణలేని ఉత్పత్తి లక్ష్యాలను వెంటనే ఆపాలన్నారు. డీజీఎంఎస్ జారీ చేసిన మార్గదర్శకాలను 100% పాటించడం యాజమాన్యం యొక్క బాధ్యత అన్నారు. గుర్తింపు కార్మిక సంఘం ప్రాథమిక భద్రతా సమావేశాలు నిర్వహించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. భద్రతాపరమైన అంశాలపై జేబీసీసీఐ లోని అన్ని సంఘాలు సమర్థవంతంగా సలహాలు, సూచనలు ఇవ్వాలన్నదే మా నిబద్ధత. సేఫ్టీ సమావేశాలు నియమితంగా నిర్వహించినప్పుడే కార్మికుల ప్రాణాలకు రక్షణ లభిస్తుందన్నారు. భద్రతను తాకట్టు పెట్టే ఉత్పత్తి లక్ష్యాలపై మేము రాజీలేని పోరాటం కొనసాగిస్తామన్నారు. కార్మికుల ప్రాణాలకన్నా ముఖ్యమైనది మరొకటి లేదని, ప్రతి కార్మికుడికి చట్టబద్ధమైన, సురక్షితమైన పని వాతావరణం కల్పించాల్సిందేనన్నారు. గుర్తింపు కార్మిక సంఘాలు తమ ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని అన్నారు. సొంతింటి పథకం పెరిక్స్ పై ఆదాయపు పన్ను రీయింబర్స్‌మెంట్ రాష్ట్ర ప్రభుత్వానికి చెందవలసిన రూ. 39,661 కోట్ల బకాయిల వసూలు విషయాల్లో కనీస స్పందన లేకపోవడం వల్ల కార్మికులకు తీవ్ర న్యాయబద్ధతల వైఫల్యం ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల భద్రత , న్యాయమైన వేతనాల అమలు చేయాలని డిమాండ్ చేశారు. భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్మిక హక్కులను గౌరవించే సంఘటిత పోరాటానికి మద్దతు ఉంటుందన్నారు.



## పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోని గత బిఆర్ఎస్ ప్రభుత్వం

- **కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి**
- **మద్దికుంటలో నూతన రేషన్ కార్డుల పంపిణీ**

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి అన్నారు. ముస్తాబాద్ మండలంలోని మద్దికుంట గ్రామంలో నూతన రేషన్ కార్డులను ఆదివారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని అసమర్థ ప్రభుత్వం వాళ్ళదని, వచ్చిన రెండు సంత్సరాల కాలంలోనే నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వందని అన్నారు. రేషన్ కార్డు అనేది కేవలం కార్డు మాత్రమే కాదు పేద మధ్య తరగతి బిడ్డల భావోద్వేగం అన్నారు. లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చూస్తూ ఉంటే ఇన్నేళ్ల ఈ రాజకీయ జీవితంలో ఈరోజు చాలా ఆనందంగా ఉందని అన్నారు. ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళామూర్తులను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని, అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని అన్నారు. మహిళలకు వడ్ల కొనుగోలు కేంద్రాలు ఇస్తే కొందరు బిఆర్ఎస్ నాయకులు అవహేళన చేశారని, అయినా కలెక్టర్ సందీప్‌కుమార్, కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి అన్ని వడ్ల కొనుగోలు కేంద్రాలను మహిళ మణులకు ఇచ్చి ఏ ఒక్క ఆటంకం లేకుండా ఆఖరి గింజ వరకు కొని చరిత్ర సృష్టించారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల మన్ననలను పొందుతుంటే కొందరికి కడుపు రగులుతుందని అన్నారు. అయినా కూడా ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం గురించి, రాష్ట్ర అభివృద్ధి గురించి నిరంతరం శ్రమిస్తూనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు, పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కదిరె సత్యం గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు, మద్దికుంట గ్రామ శాఖ అధ్యక్షులు దొనుకుల కొండయ్య, సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి తదితరులున్నారు.పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోని గత బిఆర్ఎస్ ప్రభుత్వం

## నాకే అడ్డు చెప్తారా? విమాన సిబ్బందిపై ఆర్మీ ఆఫీసర్ దాడి..

ఇండియన్ ఆర్మీ అంటే క్రమశిక్షణకు మారుపేరు. అందులో పనిచేసే సోల్జర్స్ సైతం అంతే నిబద్ధతతో ఉంటారు. కానీ అటువంటి ఆర్మీలో పనిచేస్తున్న ఓ సీనియర్ ఆఫీసర్ రెచ్చిపోయాడు. తనను అడ్డుకున్నారన్న కారణంతో స్పైస్ జెట్ విమాన సిబ్బందిపై తీవ్రంగా దాడి చేసి వీరంగం సృష్టించాడు. శ్రీనగర్ ఎయిర్ పోర్టులో జరిగిన ఈ ఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఆర్మీలో పని చేస్తున్న ఓ అధికారి శ్రీనగర్ నుంచి ఢిల్లీకి వెళ్లేందుకు ఎయిర్ పోర్టుకు వచ్చారు. తన వెంట విమానంలో అదనపు క్యాబిన్ లగేజీ తీసుకువెళ్లడానికి ప్రయత్నించాడు. అందుకు విమానసిబ్బంది నిరాకరించారు. తనను అడ్డుకోవడం పట్ల రెచ్చిపోయిన సదరు అదికారి అక్కడ ఉన్న నలుగురు స్పైస్ జెట్ సిబ్బందిపై విచక్షణరహితంగా దాడికి పాల్పడ్డాడు. ఈఘనటలో విమానసిబ్బందికి తీవ్రంగా గాయాలు అయ్యాయని సిబ్బంది వెన్నెముక కూడా విరిగిపోయింది. ఈ ఘటనపై కేసు నమోదు తేసుకున్న అధికారులు సదరు ఆర్మీ అధికారిని అరెస్టు చేశారు.

## ఘనంగా కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



మేడిపల్లి, ప్రజాస్ఫూర్తి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు డివిజన్ అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ నివాసంలో మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి లతో కలిసి హరి శంకర్ రెడ్డి ని శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం మాజీ కార్పొరేటర్ సొంత నిధులతో నిర్మించిన సాయి నగర్ హిల్స్ కాలనీ, విహారిక కాలనీ, ఇంద్రప్రస్థ కాలనీ ల కమాన్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, లేతకుల మాధవి రఘుపతి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, ప్రభు, పింగళి జోగిరెడ్డి, బుల్లెట్ శంకర్, కిరణ్ నాయక్ డివిజన్ ప్రజలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అందరి పైన అమ్మ దయ ఉండాలి : ఎమ్మెల్యే మల్లారెడ్డి



మేడిపల్లి, ప్రజాస్ఫూర్తి : అమ్మ దయ అందరి పైన ఉండాలని మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారేడి అన్నారు.,. ఆదివారం రోజున బోడుప్పల్ బంగారు మైసమ్మ బోనాలు సందర్భంగా అమ్మవారిని మాజీ జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి తో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జంట కార్పొరేషన్ల మాజీ మేయర్లు సామల బుచ్చిరెడ్డి , జక్కా వెంకటరెడ్డి బోడుప్పల్ కార్పొరేషన్ టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణా టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త చెక్రపాణి గౌడ్, కొత్త రవి గౌడ్, శ్రీధర్ గౌడ్ ,రవి ,కుమారు మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కుమ్మరుల ఆధ్వర్యంలో శ్రావణమాస బోనాలు



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం తంగడపల్లి రోడ్డులోని బంగారు కట్ట మైసమ్మ తల్లికి తంగడపల్లి గ్రామ కుమ్మరి పరిధిలోని కుమ్మరి సంఘం, ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రావణ మాస బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాలివాహన మండల కన్వీనర్ సిలివేరు శ్రీనివాస్, తాడూరి పరమేష్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బోనాలను కుండలోనే తీసే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కుమ్మరి సంఘం అధ్యక్షుడు సిలువేరు వెంకటేశం, ప్రధాన కార్యదర్శి సిలువేరు శ్రీకాంత్,దేవాలయ కమిటీ అధ్యక్షుడు సిలువేరు యాదేశ్, గౌరవ సలహాదారులు సిలువేరు నరసింహ, సంఘం పెద్దలు సిలివేరు యాదయ్య, ఊషయ్య, కృష్ణ, శంకరయ్య, నరసింహ, జంగయ్య, బిక్షపతి, గాలయ్య, ముత్యాలు, సత్యనారాయణ, పెంటయ్య, శివ, మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివాసీ గ్రామాలలోని పేదలకు నిత్యావసరాల పంపిణీ

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు శంబునిగూడెం,శెట్టిపల్లి గ్రామాలలోని 100 పేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులను రాబిన్ హుడ్ అనే స్వచ్ఛంద సంస్థ సహాయంతో కొమరారం పోలీసులు అందిచడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఇల్లందు డిఎస్పీ చంద్రభాను పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలను సందర్శినప్పుడు కొంతమంది పేదవాళ్ళు కనీస కుటుంబ అవసరాలకు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని వారి వివరాలు సేకరించి స్వచ్ఛంద సంస్థల సహాయంతో బియ్యం, కందిపప్పు,గోధుమ పిండి వారికి అందజేయడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా ఆదివాసి ప్రజలు తమ పిల్లలను బాగా చదివించి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని కోరినారు. యువత గంజాయి,మద్యపానం వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపినారు. కొంతమంది ప్రజలు వాహనాల డ్రైవింగ్ పై అవగాహన లేకుండా అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ మద్యం తాగి డ్రైవ్ చేయడం వలన రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నారు. కావున వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని తెలిపినారు. ఆదివాసి ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.గతంలో




కూడా మెడికల్ క్యాంపులు,దోమతెరలు పంపిణీ,దుప్పట్లు,సోలార్ లైట్లు,నిత్యవసర సరుకులు,యువతకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా శంభుని గూడెం,శెట్టిపల్లి గ్రామ ప్రజలు పోలీస్ శాఖకు రాబిన్ హుడ్ స్వచ్ఛంద సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల సీఐ రవీందర్,కొమరారం ఎస్సై నాగుల్ మీరా , గుండాల ఎస్సై సైదా రవూఫ్,పోలీస్ సిబ్బంది, రాబిన్ హుడ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## మచ్చలేని మహోన్నత మార్క్సిస్టు నేత సున్నం రాజయ్య

*** సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య**



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: మచ్చలేని మహోన్నత మార్క్సిస్టు పార్టీ నేత సున్నం రాజయ్య అనే సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఉన్నారు. స్థానిక మంచి కంటి భవన్లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అధ్యక్షతన సున్నం రాజయ్య ఐదవ వర్ధంతి జరిగింది. ముందుగా రాజయ్య చిత్రపటానికి కనకయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ముద్దుబిడ్డగా ప్రజల మెచ్చిన జననాయకుడిగా కామ్రేడ రాజయ్య పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. మూడుసార్లు భద్రాచలం ఎమ్మెల్యేగా పనిచేసినప్పటికీ సాధారణ జీవితం గడిపారని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా నాయకుడిగా ఎదిగారని అన్నారు. గిరిజన ప్రజలు ఉన్న భద్రాచలం నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందింది రాజయ్య ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలోనేనని తెలియజేశారు. పదవి ఉన్న లేకపోయినా నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాటం చేయడంలో సున్నం రాజయ్య ముందుండేవారని అన్నారు. నేటి రాజకీయాలలో గెలిచిన ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు పూటకు ఒక పార్టీ మారుస్తూ రాజకీయ విలువలను దిగజారుస్తున్నారని కానీ రాజయ్య నిజాయితీగా నమ్మిన ఎర్రజెండా సిద్ధాంతం కోసం కడవరకు నిలబడ్డారని, అధికార పార్టీలు ప్రలోభాలకు గురిచేసి లొంగదీసుకునే ప్రయత్నం చేస్తే అలాంటి వారికి మొహం మీద కొట్టినట్టుగా సమాధానం చెప్పారని అన్నారు. విలువ నిబద్ధత కలిగిన నిస్వార్థ నాయకుడిగా చివరిదాకా నిలబడ్డారని కొనియాడారు.నేటి తరం రాజయ్యను ఆదర్శంగా తీసుకొని నిజాయితీగా స్వార్థం లేకుండా నిబద్ధతతో ప్రజాసేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. కామెడీ సున్నం రాజయ్య లాగా నిరంతరం ప్రజల కోసం పనిచేయడమే రాజయ్యకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ ,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే బ్రహ్మాచారి ,అన్నవరపు సత్యనారాయణ ,రేపాకుల శ్రీనివాస్ ,జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ ,దొడ్డ రవికుమార్, భూక్యా రమేష్ ,నాయకులు తులసిరాం ,లక్ష్మి, సత్య ,ఇందిరా, సలీం ,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈస్ట్ శ్రీ సాయి నగర్ కాలనీ కమిటీ సభ్యులకు ఘన సన్మానం



మేడిపల్లి, ప్రజాస్ఫూర్తి ,: పిర్జాదిగూడ కార్పొరేషన్ లోని ఈస్ట్ శ్రీ సాయి నగర్ కాలనీ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కృష్ణ కాంత్, వైస్ ప్రెసిడెంట్ స్వామి నాయక్, జనరల్ సెక్రటరీ సంపత్ కుమార్, జాయింట్ సెక్రటరిలు సత్యనారాయణ, శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ లు కోటేశ్వరరావు, మధు, ట్రెసరర్ యాకుబ్ రెడ్డి,లను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి పథంలో నడిపించడానికి కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు నూతనంగా బాధ్యతలు చేపట్టిన అసోసియేషన్ సభ్యులకు అభినందనలు తెలిపారు,మీ నిబద్ధత కాలనీ శ్రేయస్సు దిశగా సాగాలని అన్నారు. మీకు మా నుండి, కాంగ్రెస్ పార్టీ నుండి పూర్తి సహకారం ఉంటుంది. కాలనీ అభివృద్ధికి కమిటీ సభ్యులు అందరూ కలిసి పనిచేయాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో శ్రీలత భద్రు నాయక్, మణిరం నాయక్,ఉపేందర్, క్రాంతి కుమార్ ,సత్యనారాయణ గౌడ్, సంపత్ రెడ్డి, జుమ్లా నాయక్ , శ్రీపతి లతోపాటు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ పరిష్కరిస్తున్నాం

*** బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

జీడిమెట్ల, (ప్రజాస్ఫూర్తి) : డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించామని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద రేషన్ షాప్, అంగన్ వాడి సెంటర్ ఏర్పాటు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నగరంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించామన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద రానున్న రోజుల్లో కూడా అన్ని రకాల వసతులను కల్పిస్తామన్నారు. సమస్యలు లేని సముదాయంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అభివృద్ధి



చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి 5వ బ్లాక్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఫర్జానా సలీమ్,4వ బ్లాక్ ప్రెసిడెంట్ వెంకట్ రావు, 2వ బ్లాక్ ప్రెసిడెంట్ లజరాస్, జనరల్ సెక్రటిస్ రమేష్, షైక్ రఫీ, రాజు, ట్రెజరర్ సలీమ్, చిచ్చా, కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ గంట రాము, ప్రభాకర్, నాగరాజు, సూరిబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ హానీఫ్ భాయ్, నర్సింగ రావు, జాయింట్ సెక్రటరీ పఠాన్ బషీర్ బాషా, డి.రవి, గంగ, తాబాస్మా, యోగి బాబు, ఆర్గనైజర్స్, అనిల్, ఫిరోజ్, ఖాదిర్, హైమద్, వెంకట రమణ,రవి, వినయ్, సలహాదారులు ఎస్.కృష్ణ, తయ్యాబ్ భాయ్, నర్సింహా గౌడ్, సర్దార్ భాయ్, జంగిర్ భి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పాలిటెక్నిక్‌లో గెస్ట్ లెక్చరర్ పోస్టులకు ధరఖాస్తులకు ఆహ్వానం

అందోలు, ప్రజాస్ఫూర్తి: జోగిపేటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఖాళీగా ఉన్న గెస్ట్ లెక్చరర్ల పోస్టులకు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వాణి ఒక తెలిపారు. సీఎంఈ పోస్టులు 5, ఈసీఈ 4, ఇంగ్లీష్ 1, గణితం 2, ఫిజిక్స్ 2, కెమిస్ట్రీ 2 మొత్తం 16 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆమె తెలిపారు.కేవలం మహిళలకు మాత్రమే ఈ పోస్టులకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 3వ తేది నుంచి 5వ తేది వరకు ధరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ పోస్టులకు గాను డిగ్రీ, పీజీ అర్హత కలిగి ఉండాలని ఆమె తెలిపారు. ఈ పోస్టుల ఇంటర్వ్యూ తేదీని అభ్యర్థులకు తెలియజేస్తామన్నారు.

**స్పాట్ అడ్మిషన్లకు ధరఖాస్తులు**

జోగిపేటలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్ల కొరకు ఈనెల 5,6 తేదీల్లో కళాశాలలో ధరఖాస్తులు ఇవ్వబడతాయని తెలిపారు. సీఎస్ఈ, ఈసీఈ కోర్సులకు సంబంధించి ధరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ వాణి విద్యార్థులను కోరారు. స్పాట్ అడ్మిషన్ల తేదీని, ఖాళీల సంఖ్యను తర్వాత ప్రకటిస్తామని తెలిపారు.



**ఆదివాసులపై ఫారెస్ట్ సిబ్బంది**

# దౌర్జన్యాలు, తప్పుడు కేసులను ఖండించాలి

*** ఎన్ డి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నేత ఆవునూరు మధు డిమాండ్**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: దమ్మపేట మండలంలోని నాగుపల్లి ప్రాంతంలో ఉన్న భూదాన భూమిని 2000 సం. నుండి సాగు చేసుకుంటున్న ఆదివాసిలపై దమ్మపేట ఫారెస్ట్ అధికారులు దాడులు చేసి పార్టి మండల నాయకులు పామర్తి లక్ష్మయ్యతో పాటు. స్థానిక ఆదివాసీలపై తప్పుడు కేసులు పెట్టారని అక్రమ నిర్బంధంలోకి తీసుకున్నారని వారిని వెంటనే విడుదల చేయాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు డిమాండ్ చేశారు. భూదాన భూమిపై ఎలాంటి అధికారాలు ఫారెస్ట్ వారికి లేకున్నా ఆదివాసు లపై దాడులు చేయటం గుడిసెలను కూలగొట్టడం వంట సామాగ్రిని విధ్వంసం చేయడం మోటార్ సైకిల్ ను తీసుకెళ్లటం లాంటి అటవీశాఖ అధికారుల చర్యల దుర్మార్గమైందని ఆయన అన్నారు. ఆదివారం కొత్తగూడెంలో ఐఎఫ్టియు కార్యాలయంలో న్యూడెమోక్రసీ జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆవునూరి మధు మాట్లాడుతూ భూదాన భూమిపై ఎలాంటి చట్టబద్ధ హక్కులు అటవీశాఖకు లేవని తమకు సంబంధం లేని భూమిపై వారి జోక్యం చేసుకొని ఆదివాసులపై దౌర్జన్యాలు కేసులు పెట్టటానికి ఎవరు అధికారం ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. ఆదివాసులపై తప్పుడు కేసులను ఉప సంహరించుకోవాలని అరెస్టు చేసిన పామర్తి లక్ష్మయ్య, ఆదివాసులను వెంటనే విడుదల చేయాలని,చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించిన ఫారెస్ట్ అధికారులపై చర్య లు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దమ్మపేట ప్రాంతాలు ఫారెస్ట్ సిబ్బంది ఆదివాసీలపై జరిపిన దాడులు,అక్రమ కేసులు, అనాగరిక చర్యలను ప్రజలు ఆదివాసి గిరిజన ప్రజా సంఘాలు ఖండించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె. ఉమర్ ల,కార్యదర్శి నాయ కుడు కుంజా కృష్ణ, ఐఎఫ్టియు నాయకులు ఎన్ సంజీవ్ ఆదివాసి రైతులు కొండ పినేని సత్యనారాయణ, రాఘవులు,ఎస్.ఆది నారాయణ, లక్ష్మయ్య,మోటు,దినేష్ తదితరులు పాల్గొన్నారు...

# నార్త్ అమెరికా తెలుగు సొసైటీ అధ్యక్షులుగా ఎన్నికైన మందడి శ్రీహరికి ఘన సన్మానం



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : నార్త్ అమెరికా తెలుగు సొసైటీ అధ్యక్షులుగా తెలుగు బిడ్డ మందడి శ్రీహరి (యుఎస్ఎ) ఎన్నికయ్యారు. ఆదివారం కెపిహెచ్బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నార్త్ అమెరికా తెలుగు సొసైటీ నూతన అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన మందడి శ్రీహరి ని ఘనంగా సన్మానించారు. ఆంధ్రప్రదేశ్లోని గుంటూరు జిల్లా కట్టమూరు గ్రామానికి చెందిన మందడి శ్రీహరి ఇండియాలోనే ఉన్నత విద్య అభ్యసించి అమెరికాలోని న్యూ జెర్సీలో స్థిరపడ్డారు. అమెరికాలో తెలుగువారి అభ్యున్నతి కోసం తెలుగు సంఘాలు ఎన్ఆర్ఐ టీడీపీ కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషించి విశిష్టమైన సేవలు అందించారు అక్కడి వారి ఆదరాభిమానాలతో నార్త్ అమెరికా తెలుగు సొసైటీ అధ్యక్షులుగా ఎంపికయ్యారు.. ఈ సందర్భంగా వారి స్వదేశీ పర్యటనలో భాగంగా ఆదివారం హైదరాబాద్ విచ్చేయగా వారికి కెపిహెచ్బి కాలనీలో అభినందన సభ ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేపీహెచ్బీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు , కాకతీయ సేవా సమితి అధ్యక్షులు గణేశుని అజయ్ కుమార్ , మందడి వరప్రసాద్ రావు, గురు ప్రసాద్ , హైదరాబాదులో స్థిరపడిన కట్టమూరు గ్రామానికి చెందిన వాస్తవ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్కేటింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అంబిటస్ విద్యార్థులు




**- విద్యార్థులకు అభినందనలు**

**- అంబిటస్ విద్యాసంస్థల చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి**

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రఇ వలిగొండ రోడ్డులోని అంబిటస్ ది స్కూల్ కు చెందిన విద్యార్థులు గ్రేటర్ హైదరాబాద్ ఇంటర్ స్కూల్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ 2025 లో పాల్గొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ స్పోర్ట్స్ హబ్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభను కనబరిచారు. అంబిటస్ ది స్కూల్ నుంచి 28మంది పాల్గొనగా వారిలో 16మంది విద్యార్థిని, విద్యార్థులు విజేతలుగా నిలిచారు. స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గ్రేటర్ హైదరాబాద్ ఇంటర్ స్కూల్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ 2025, ప్రొఫెసర్ జయశంకర్ స్పోర్ట్స్ హబ్ వారు మొదటి, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా అంబిటస్ విద్యాసంస్థల చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి విజేతలను ఆదివారం అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 202425 విద్యా సంవత్సరంలో ప్రారంభించిన పాఠశాలలో విద్యార్థులు స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో రెండవసారి ఉత్తమ ప్రతిభ కనబరచడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్కేటింగ్ కోచ్ సిహెచ్ సైదులు, పిఈటి ఉమాపతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాముకాటుతో చిన్నారి మృతి...

**- జోగిపేటలో అలుముకున్న విషాధఛ్ఛాయలు**

అందోలు, ప్రజాస్ఫూర్తి: జోగిపేటలోని కృష్ణవేణి పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న పిట్ల నవ్య (10) ఆదివారం పాముకాటుకు గురై మృతి చెందిన విషాదకర ఘటన చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పిట్ల లక్ష్మన్ సోదరుడైన శ్రీనివాస్‌కు ఒక కూతురు, కొడుకు ఉన్నారు. కూతురు నవ్యకు ఇంట్లోనే పాము కరవడంతో మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో జోగిపేటలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో పరీక్షించిన వైద్యులు వెంటనే యాంటీ స్నేక్ వినమ్ ఇంజక్షన్ చేసారు. బాలిక పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రి వర్గాలు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేసారు. సంగారెడ్డి ఆసుపత్రికి చేరుకున్న పది నిమిషాల్లోనే బాలిక మృతి చెందినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. బాలిక నవ్యకు నాగుపాము కాటు వేసినట్లుగా స్థానికులు చెబుతున్నారు. బాలిక మృతితో పట్టణంలోని ఇందిరానగర్, 3వ వార్డులో విషాధఛ్ఛాయలు అలుముకున్నాయి. ప్రతి రోజు తోటి పిల్లలతో సరదాగా ఆడుకునే చిన్నారి మృత్యువాతకు గురికావడాన్ని స్థానికులు జీర్ణించుకోలేకపోతున్నారు. కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి.



# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులందరూ గృహప్రవేశం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి కల

*** ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

రాజాపేట , ప్రజా స్ఫూర్తి : పేరుకు ఇండ్లు ఇచ్చినట్టు కాదు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు అందరూ గృహప్రవేశం చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం రాజపేట మండల కేంద్రంలోని రజక కాలనీ, ఎస్సీ కాలనీ, నమిల చౌరస్తా, అన్ని వాడలలో ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు. రాజపేట పట్టణంలో 40 ఇండ్లు మంజూరు కాగా 34 మంది లబ్ధిదారులు పనులు ప్రారంభించారని అందులో ఒకరికి బేస్మెంట్ బిల్లు రాగా మరో 14 మంది లబ్ధిదారులకు వారం రోజుల్లో బిల్లు రానున్నట్లు సెక్రటరీ వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేకు వివరించారు. మార్నింగ్ వాక్ చేసి పలువురిని ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేదవారి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. రాజపేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు తెలుసుకుని చీపురు పట్టి ఊడ్చి, డ్రైనేజీలో చెత్త తీశారు. మహిళా సంఘాలలో లక్ష రూపాయలు ఇండ్ల లబ్ధిదారులకు రుణం తక్షణమే మంజూరు చేస్తున్నామని బిల్లు మంజూరు అయినప్పుడు రూ.20,000 లు కట్ అవుతాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తున్న లబ్ధిదారులను కలిసి పురోగతి ఎక్కడ వరకు వచ్చిందో తెలుసుకున్నారు. ప్రభుత్వం



నిర్ణయించిన ధరలకే మెటీరియల్ అమ్మాలని సూచించారు. సిమెంట్ ఇటుకలు తయారు చేస్తున్న కేంద్రాన్ని పరిశీలించి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు తక్కువ ధరలకు సప్లై చేయాలని కోరారు. రాజపేట మండల కేంద్రంలో ఉన్న పంచాయతీ కార్మికుల సమస్యలు తెలుసుకుని వారు చేస్తున్న పనిని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు కూడా ఈ ప్రభుత్వం మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిందని నిర్మాణం జరుగుతున్న ఇంటిని పరిశీలించారు. అదేవిధంగా వారికి 50 బస్తాల సిమెంటును అందజేస్తామని హామీ ఇచ్చారు. దసరాలోపు గృహప్రవేశాలు చేస్తే పట్టుబట్టలు యాటపోతు ఇస్తానని అన్నారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వెంట రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామ్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాడోత్తు విఠల్ నాయక్, నమిల కేదారి గౌడ్, గౌటే లక్ష్మణ్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షులు మీడియా ఇన్చార్జి ఇంజ నరేష్, పెద్దోళ్ల ప్రభాకర్, ఆడెపు శ్రీశైలం, ఆకిరెడ్డి రమేష్ అంకతి రమేష్, రాపాక తిరుపతి, బొంత సుధాకర్, పాండవుల బసవరాజ్ గౌడ్, చల్లూరు బాల నర్సయ్య, రేగు



సిద్దులు, రఘునాథపురం అధ్యక్షులు రమేష్, భద్రయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు రాంజీ నాయక్, కొత్తజాల పాండు, రావుల హరిబాబు రేణిగుంట అధ్యక్షులు బొద్దుల నగేష్, రేణిగుంట కొక్కొండ సిద్దులు వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

*** *పద్మశాలి సంఘం కమ్యూనిటీ హాల్ మంజూరీకై వినతి:**

రాజపేట పట్టణ కేంద్రంలో 3వ వాడ కట్టు పద్మశాలి సంఘం కమ్యూన్టి హాల్ మంజూరి కోసం ఆలేరు ప్రభుత్వ విప్ ఎంఎల్ఏ బీర్ల ఐలయ్య కు వినతి పత్రాన్ని అందజేశారు. అందుకు కోసంసానుకూలంగా స్పందించిన ఎంఎల్ఏ మంజూరు చేస్తా అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పద్మ శాలి మూడో వాడకట్టు సభ్యులు పెంట రమేష్,బల్లకృష్ణ గర్దాస్ శ్రీశైలం పెంట సత్యనారాయణ బెంగాల్దాస్ హరిబాబు కొంక భాస్కర్ సన్నపురి నర్సింహులు తదితరులుపాల్గొన్నారు.

*** ఫ్రెండ్షిప్ డే వేడుకలు : అన్ని బంధాల కన్నా.. స్నేహ బంధమే మిన్న : ఇంజ మహేష్ మాదిగ**

యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండలం,.. కల్వపల్లి గ్రామంలో, చర్చి భూమి పూజ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన, ప్రభుత్వ విప్పు, ఆలేరు శాసనసభ్యులు బిర్లా ఐలయ్య స్నేహితుల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐలయ్య స్వయంగా ఫ్రెండ్షిప్ బాండును బట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో, ఎం ఈ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కొండపల్లి సురేష్ మాదిగ, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు... నిమిలా మహేందర్ గౌడ్, కంటెస్టెంట్ జెడ్పిటిసి, బుడిగ పెంటయ్య గౌడ్, ఆలేరు యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్, ఇంజ నరేష్, కాలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు, కాకళ్ళ శ్రీకాంత్, ఇంజశ్రీ రాములు, ఇంజస్ట్ స్టీవెన్, ఎస్సీ సెల్ మండల నాయకులు... కలకుంట్ల సంపత్, బాపట్ల రాజు తదితరులు పాల్గొన్నారు. మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి విజ్ఞప్తి మేరకు మిల్క్ చిల్లింగ్ సెంటర్ భవనం రిపేర్ల కోసం నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కోరగా త్వరలోనే నిధులు మంజూరీ చేస్తానని హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య తో బహిరంగ చర్చ కి సిద్ధం

- **కర్రే ప్రవీణ్**
- **కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు చెప్పడం మానుకోవాలి..**
- **రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్**




యాదగిరిగుట్ట ప్రజా స్ఫూర్తి : యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇల్లులు బీజేపీ వాళ్ళకి ఇస్తున్నాం బిఆర్ఎస్ వాళ్ళకి ఇస్తున్నాం అని డబ్బా కొడుతూ సోషల్ మీడియా లో గొప్పలు చెప్పుకుంటున్నారు ఇలాంటివి మీరు ఆపేస్తే మంచిది జనాలు నవ్వుకుంటున్నారు మిమ్మల్ని చూసి ఈ నేపధ్యంలో ఇందిరమ్మ ఇండ్ల 5 లక్షల రు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నట్టు చెప్పుకోవడం సిగ్గు చేటని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం బీజేపీ కేంద్ర ప్రభుత్వం పిఎంఏవై స్కిం క్రింద 2,50 000 రూ. ఇస్తుందని కానీ కాంగ్రెస్ పార్టీ మొత్తం 5 లక్షల రూ. ఇస్తుందని స్థానిక ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చెప్పుకుంటారని ఇది తెలియకుంటే ప్రభుత్వ ఫీల్డ్ ఆఫీసర్ లను అడిగి తెలుసుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వ ఫీల్డ్ ఆఫీసర్ లు పిఎంఏవై ఆప్ లో ఫోటోలు అప్లోడ్ చేస్తున్నారా లేదా...దీనిపై బిజెపి పార్టీ తో బహిరంగ చర్చకు ఆలేరు ఎం ఎల్ ఏ సిద్ధమా అని కర్రె ప్రవీణ్ ప్రశ్నించారు. కేంద్రం ఇచ్చే ఎన్ఎఫ్ బిఎస్ పథకం లో వచ్చే 20000 కూడా మావే అని కాంగ్రెస్ కార్యకర్తలు చెప్పుకోవడం సిగ్గు చేటు బీజేపీ కండువా లు వేసుకొని మీరు చెక్కులు పంచితే బాగుంటుంది అని ఎద్దేవా చేశారు సంబదింత అధికారులు కాగ్రెస్ కార్యకర్తలకు అ చెక్కులు ఎట్లా ఇస్తారని ప్రశ్నించారు.ఇట్టి కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శులు మందోజు నరేష్, జిల్లా భాను చందర్,కార్యదర్శి లు దొమ్మాట ప్రభాకర్, ఆవుల సత్యనారాయణ, ఆలేటి కర్ణ, సీనియర్ నాయకులు కర్రే లక్ష్మయ్య, బోడ బుచ్చి బాబు,వంశీ,సుధగాని శివ,బొమ్మ కుమార్, విజయ్, సంద ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## మహా సంపర్క అభియాన్ కార్యక్రమంలో గడప గడపకు బీజేపీ

*** మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్**

ప్రజా స్ఫూర్తి ,నల్లగొండ : నల్గొండ రూరల్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నల్గొండ మండలంలోని వెలుగుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొనీ గ్రామంలో గడప గడపకు వెళ్లి ప్రజలతో నేరుగా కలిసి బీజేపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు బిజెపి పార్టీకి మద్దతుగా మిస్డ్ కాల్ ఇవ్వాలని ప్రజలను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ..ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశవ్యాప్తంగా ప్రవేశ పెడుతున్న సంక్షేమ ఫలాలను



ప్రజలకు చేరవేసేందుకు ప్రతి కార్యకర్త బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పోలింగ్ బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం కొరకు మరింత కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బిజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్ గౌడ్ , రాష్ట్ర నాయకులు వీరెల్లి చంద్రశేఖర్ , మండల అధ్యక్షులు బొగరి అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి బాకీ నరసింహ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని చండీ, కుబేర, పాశుపత యాగం

*** రాష్ట్ర అధ్యక్షుడు వాసుదేవ శర్మ**

రాజాపేట, ప్రజా స్ఫూర్తి : రాజాపేటకు చెందిన యాదాద్రి భువనగిరి జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు చలివేదుల రాజేశ్వర్ శర్మ అధ్యక్షతన శనివారం భువనగిరి ఎమ్మెన్నార్ గార్డెన్ లో ధూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా స్థాయి ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జూలై నెలలో హైదరాబాద్ తుల్జా భవన్లో నిర్వహించిన చండీ,కుబేర, పాశుపత యాగం విజయవంతం అయినందుకు భువనగిరిలో రాష్ట్రంలోనే మొట్టమొదటి అభినందన సభ ఏర్పాటు చేసినట్లు జిల్లా అధ్యక్షులు చలివేదుల రాజేశ్వర శర్మ తెలుపుతూ కృతజ్ఞతలు చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు పాలకులు ఆయురారోగ్యాలతో ఉండాలని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ధూప, దీప, నైవేద్య అర్చక జీవితాలు బాగుపడాలని హైదరాబాదులో చండీ కుబేర పాశుపత యాగం నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి తిరునగరి వెంకటాద్రి స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను ధూప దీప నైవేద్య అర్చకులకు తెలియజేస్తూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘ కన్వీనర్ హర కీర్తి అమరేశ్వర



శర్మ, మహిళా కన్వీనర్ విశాలాక్షి, రాష్ట్ర సహాయ కార్యదర్శి పవన్ శర్మ, ప్రచార కార్యదర్శి పరిపూర్ణాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమారా చార్యులు, కోశాధికారి అమలేశ్వర్, గౌరవ సలహాదారులు వేణుగోపాల శర్మ,,సభ్యులు కిషోర్ కుమార చార్యులు, కోటేశ్వర్ వల్లంబట్ల శ్రీనివాస్ శర్మ, వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, జిల్లా అర్చకులు పాల్గొన్నారు. యాగంలో పాల్గొన్న జిల్లా అర్చకులకు రాష్ట్ర అధ్యక్షులు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు జిల్లా అధ్యక్షులు చలివేదుల రాజేశ్వర్ శర్మ పాల్గొన్న వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు ఇతర రాష్ట్ర బాధ్యులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## సెమిస్టర్లో మార్కులు తక్కువగా వచ్చాయని బీటెక్ విద్యార్థి ఆత్మహత్య



జీడిమెట్ల, (ప్రజాస్ఫూర్తి) : సెమిస్టర్లో మార్కులు తక్కువగా వచ్చాయని బీటెక్ విద్యార్థి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మంచిర్యాల జిల్లా తెల్లం పల్లి ప్రాంతానికి చెందిన జడల రమేష్ ఉపాధి నిమిత్తం నగరానికి వలస వచ్చి షాపూర్ నగర్ సంజయ్ గాంధీనగర్ లో నివాసం ఉంటున్నాడు. ఇతని కుమారుడు జడల అక్షయ్ (18) దుండిగల్ లోని ఎంఎల్ఆర్ కళాశాలలో బీటెక్ చేస్తున్నాడు. శనివారం మధ్యాహ్నం 1 గంటల ప్రాంతంలో ఫోన్ మాట్లాడిన తరువాత సాయంత్రం 5 గంటల సమయంలో తండ్రి రమేష్ ఇంటికి వచ్చి చూడగా లోపల బెడ్ షీట్తో సీలింగ్ ఫ్యాన్ కొండికి ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించాడు. వెంటనే కిందకు దించి చూడగా అప్పటికే మృతి చెందాడు. తన కుమారుడి పక్కన ఓ లెటర్ కనిపించడంతో ఆ లెటర్లో తన చావుకు ఎవరు కారణం కాదని, సెమిస్టర్లో మార్కులు తక్కువగా రావడంతో చనిపోతున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని తండ్రి రమేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## బీఎస్పీ జాతీయ కోఆర్డినేటర్ ను కలిసిన మునుగోడు నాయకులు



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: బీఎస్పీ జాతీయ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్సీ అంతర్ సింగ్ రావును ఆ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. నార్కెట్ పల్లి పరిధిలోని వివేరా హోటల్ లో నిర్వహించిన బీఎస్పీ నల్లగొండ జిల్లా సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్సీ అంతర్ సింగ్ రావు హాజరయ్యారు. మునుగోడు నియోజకవర్గంలో బీఎస్పీ పార్టీ స్థితిని తెలుసుకున్నారు. పార్టీ అభ్యున్నతికి చేయాల్సిన కార్యాచరణను సూచించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి కత్తుల పరమేష్, నియోజవర్గ అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్, నియోజకవర్గ కోశాధికారి మాద రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్ ప్రపంచానికి మార్గదర్శక కాంతిగా నిలుస్తుంది

**: వెంకయ్యనాయుడు**

పాకిస్తాన్ ఉగ్రవాదులపై భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పై ఈ రోజు ఓ ప్రత్యేకమైన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత సాయుధ దళాలకు, 'ఆపరేషన్ సింధూర్' విజయంలో కీలక పాత్ర పోషించిన మన గొప్ప శాస్త్రవేత్తలకు వందనం చేయడానికి అందరూ సమావేశమైనట్లు తెలిపారు. అలాగే యుద్ధంలో వారి సేవలను యువతరం, సాధారణ ప్రజలతో పంచుకోవాలి, వారు చూపిన ఆదర్శవంతమైన వీరత్వాన్ని, కేవలం 22 నిమిషాల్లో



ఆపరేషన్ సింధూర్ ను విజయవంతం చేయడంపై

ఖచ్చితమైన విధానాన్ని హైలైట్ చేయాలని అన్నారు. ఇది ఒక గొప్ప విజయం.. భారతదేశం ఆధ్యాత్మిక జ్ఞానం, సాంస్కృతిక గొప్పతనానికి నిలయంగా ఉంది. భారత్ టెక్నాలజీ, జ్ఞానం ప్రపంచానికి మార్గదర్శక కాంతిగా నిలుస్తుంది. భారత్ ఎల్లప్పుడూ ఆదర్శప్రాయమైన సహనం, ఒత్తిడికి ప్రసిద్ధి చెందింది. భారత్ ఎప్పుడూ ఏ దేశంపై దాడి చేయలేదు. మేము ఈ వలసవాద ఆలోచన, పాలన వ్యవస్థను వ్యతిరేకిస్తున్నాము. భారత్ పాకిస్తాన్ పై దాడులను కేవలం స్వీయ రక్షణ కోసం మాత్రమే చేసిందని ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చెప్పుకొచ్చారు.

## విషాదం.. ఆ నలుగురు ఎన్ఆర్ఐలు మృతి

అమెరికాలో భారత సంతతికి చెందిన నలుగురు వ్యక్తులు అదృశ్యమైన ఘటన విషాదాంతమైంది. వెస్ట్ వర్జీనియాలోని ఆ ఆలయానికి వెళ్తున్న క్రమంలో వారు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురి కాగా.. ఆచూకీ లభ్యం కాలేదు. తాజాగా ఆ నలుగురు ప్రమాదంలో మరణించినట్లు మార్షల్ కౌంటీ పోలీసులు తెలిపారు. బాధిత వ్యక్తులు ఒకే కుటుంబానికి చెందిన ఆశా దివాన్ (85), కిశోర్ దివాన్ (89), శైలేష్ దివాన్ (86), గీతా దివాన్ (84) లుగా గుర్తించారు. వీరంతా న్యూయార్క్ లోని బఫలో నుంచి వెస్ట్ వర్జీనియాలోని మార్షల్ కౌంటీలో ఉన్న ప్యాలెస్ ఆఫ్ గోల్డ్ కు బయల్దేరారు. దారిమధ్యలో బిగ్ వీలింగ్ క్రీక్ రోడ్డులో కారు అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న కట్టవైపు దూసుకెళ్లింది. జులై 29నే వీరంతా అదృశ్యం కాగా.. ఆగస్టు 2న ప్రమాదానికి గురైన వెహికల్ ను పోలీసులు గుర్తించారు.

# బనకచర్లపై ఎంతవరకైనా పోరాడతాం: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ధర్మారం: ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకునేందుకు ఎంతవరకైనా పోరాడతామని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అభ్యంతరాల మేరకే బనకచర్ల అనుమతులను సీడబ్ల్యూసీ, గోదావరి నదీ యజమాన్య బోర్డు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ తిరస్కరించాయన్నారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ అభ్యంతరాలతో కేంద్రం పర్యావరణ అనుమతులు నిలిపివేసిందన్నారు. పెద్దపల్లి జిల్లా ధర్మారంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి



లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఉత్తమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో బనకచర్లపై తమ వాదనలు గట్టిగా వినిపించామని మంత్రి చెప్పారు. ఈ ప్రాజెక్టు రాష్ట్ర విభజన చట్టం, 1980గోదావరి నదీజలాల పంపిణీ ఒప్పందాలకు వ్యతిరేకంగా ఉందన్నారు. ఇవన్నీ తెలిసిన భారత రాష్ట్ర సమితి నేతలు బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని ఉత్తమ్ విమర్శించారు.

*** 84 శాతం మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం**

రాష్ట్రజనాభాలో 84 శాతం మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 89 లక్షల రేషన్‌కార్డులు ఉండగా.. తమ ప్రభుత్వం వచ్చాక ఆ సంఖ్య 98.59లక్షలకు చేరిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా 8.64లక్షల కొత్త కార్డులు జారీ చేసిందని తెలిపారు. గతంలో 2.81కోట్ల మందికి నాసిరకమైన దొడ్డు బియ్యం పంపిణీ చేశారని.. ఇప్పుడు 3.17కోట్ల మందికి నాణ్యమైన సన్న బియ్యం అందిస్తున్నామని మంత్రి వివరించారు. గత ప్రభుత్వం పంపిణీ చేసిన దొడ్డు బియ్యం ఎవరూ తినడం లేదనే ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను అంత ఈజీగా తీసుకోవద్దు: కేటీఆర్

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను అంత ఈజీగా తీసుకోవద్దని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పార్టీ శ్రేణులకు సూచించారు. '' మాగంటి గోపీనాథ్ అకాల మరణం చాలా బాధాకరం. అనుకోకుండా వచ్చిన ఉప ఎన్నికలో పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలి. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో క్లాస్, మాస్ అందరూ ఉంటారు. హైదరాబాద్‌లో లక్ష మంది పేదలకు జీవో 58, 59 కింద పట్టాలు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం. అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలవలేదు. పేద వారికి మాత్రమే హైడ్రా నిబంధనలు వర్తిస్తాయా? సన్న బియ్యంతో విద్యార్థులకు



అన్నం పెట్టింది.. కేసీఆర్ ప్రభుత్వమే. తెలంగాణలో మతం పేరుతో కేసీఆర్ రాజకీయం చేయలేదు. 20 నెలల కాంగ్రెస్ పాలనలో ఒక్క మంచి పని కూడా చేయలేదు. నూరు రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ప్రజలను మోసం చేశారు'' అని కేటీఆర్ విమర్శించారు.

## కేసీఆర్ మాటలతోనే.. ఏపీ 'బనకచర్ల' చేపట్టింది

**: మహేశ్‌కుమార్ గౌడ్**

జక్రాన్‌పల్లి: మాజీ సీఎం కేసీఆర్ మాటలతోనే ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును చేపట్టిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. గోదావరిలో 3 వేల టీఎంసీల మిగులు జలాలు ఉన్నాయని, వాటిని ఏపీ వాడుకోవచ్చని గతంలో కేసీఆర్ అన్నారని.. అందుకే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేసిందని చెప్పారు. తెలంగాణను వదిలేసి రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసీఆర్ వ్యాఖ్యానించారని గుర్తుచేశారు. ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో



తెలంగాణ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. నిజామాబాద్ జిల్లాలో కొనసాగుతున్న జనహిత పాదయాత్ర సందర్భంగా జక్రాన్‌పల్లి మండలం అర్గుల్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. "ఎమ్మెల్సీ కవిత ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్నారో నాకు తెలియదు. కులగణన కోసం దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ పోరాటం చేశారు. ఆయన కోరిక మేరకు సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణలో కులగణన చేపట్టారు. అలాంటిది ఇప్పుడు బీసీలపై కవిత ప్రేమ ఒలకబోస్తున్నారు." అని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రి సీతక్కతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## లోపాలను సరిదిద్దుకుని పార్టీని ముందుకు నడపాలి

**: మంత్రి సీతక్క**

నిజామాబాద్: కాంగ్రెస్ పార్టీలో గ్రూపులను పక్కనపెట్టి అందర్నీ నేతలు ఐక్యంగా ముందుకు తీసుకెళ్లాలని మంత్రి సీతక్క సూచించారు. టీపీపీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన జనహిత పాదయాత్ర నిజామాబాద్ జిల్లాలో కొనసాగుతోంది. ఈ సందర్భంగా జక్రాన్‌పల్లి మండలం అర్గుల్‌లో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, ఏఐసీసీ రాష్ట్రవ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడారు. '' నాయకులు లోపాలను సరిదిద్దుకుని పార్టీని ముందుకు నడపాలి. మనకు నచ్చిన వారిని కాదు.. సమాజానికి నచ్చిన నాయకుడిని ముందుకు తీసుకెళ్లాలి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కలసికట్టుగా పనిచేయాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి. గ్రామస్థాయి నుంచి నాయకులను తయారు చేయాలి. ప్రజల కోసం, సమాజాభివృద్ధి కోసమే పనిచేయాలి. ఎన్నికల వచ్చినప్పుడు భాజపా విభజన రాజకీయాలు



చేస్తోంది'' అని సీతక్క అన్నారు.

## సైబర్ నేరగాళ్ల కోసం దేశవ్యాప్తంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో గాలింపు



హైదరాబాద్: సైబర్ నేరగాళ్ల ఆటలు కట్టించేందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ) అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దేశవ్యాప్తంగా విస్తృత గాలింపు చేపట్టి.. ఇప్పటి వరకు 27 మంది మహిళలు సహా 228 మంది సైబర్ నేరగాళ్లను అరెస్టు చేశారు. నిందితుల కోసం ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, యూపీ, పశ్చిమబెంగాల్, ఝార్ఖండ్ రాష్ట్రాల్లో గాలింపు చర్యలు చేపట్టినట్లు వివరించారు. నిందితులపై తెలంగాణలో 189, దేశవ్యాప్తంగా 1,313 కేసులు నమోదైనట్లు అధికారులు తెలిపారు. వారంతా ఈ ఏడాది దేశ వ్యాప్తంగా రూ.92 కోట్లు కాజేసినట్లు వెల్లడించారు.

## ఏపీ విభజన చట్టానికి బనకచర్ల వ్యతిరేకం: మంత్రి ఉత్తమ్

రామగుండం: బనకచర్ల విషయంలో ఏపీ మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యలను వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. గోదావరి జలాలను రాయలసీమకు తీసుకువెళ్తానని కేసీఆర్ గతంలో అన్నారని.. అప్పుడే బనకచర్లకు బీజం పడిందని విమర్శించారు. రామగుండం నియోజకవర్గం అంతర్గాంలో రామగుండం ఎత్తిపోతలను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం నుంచి తాము ప్రతిపాదన ఇవ్వడం వల్లనే కేంద్రం బనకచర్లను వ్యతిరేకించిందని తెలిపారు. "ఏపీ విభజన



చట్టానికి బనకచర్ల వ్యతిరేకం. భారత రాష్ట్ర సమితి నేతలు ప్రజల్లో తప్పుడు సంకేతాలు ఇస్తున్నారు. కాళేశ్వరాన్ని మంథని నియోజకవర్గ పరిధిలో కట్టారు. ఒక్క ఎకరానికి కూడా నీరు ఇవ్వలేదు. రూ.లక్ష కోట్లను గత ప్రభుత్వం వృథా చేసింది. రూ.38 వేల కోట్లతో ప్రాణహితచేవెళ్ల కట్టి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. కాళేశ్వరం ప్రాజెక్టు ఉపయోగంలో లేకపోయినా రికార్డు స్థాయిలో వరి పంట పండింది. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న వాటితో పాటు కొత్త ప్రాజెక్టులను గోదావరిపై నిర్మిస్తాం. గోదావరి పరివాహక ప్రాంతాలను పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి తీసుకువస్తాం. ఇచ్చంపల్లి వద్ద కూడా ప్రాజెక్టు మొదలుపెడతాం" అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు.



## కేసీఆర్, హరీష్ రావు, ఈటలలకు ఊహించని షాక్

కాళేశ్వరం నివేదికపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సచివాలయంలో జరిపిన కీలక సమావేశం ముగిసింది. కాగా ఇటీవలే కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్ తుది నివేదికను ప్రభుత్వానికి అందజేసిన విషయం తెలిసిందే. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ఈ నివేదికను అధ్యయనం చేయడానికి ఉన్నతాధికారులతో ఓ కమిటీ ఏర్పాటు చేసారు. ఈ కమిటీ సీఎస్ రామకృష్ణారావు నేతృత్వంలో నీటిపారుదల శాఖకు చెందిన అధికారులు సభ్యులుగా ఉన్నారు. అయితే రేపు తెలంగాణ కేబినెట్ సమావేశం అయ్యి కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఓ నిర్ణయం తీసుకోనున్న నేపథ్యంలో సీఎస్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. అయితే ఈ సమావేశంలో కమిషన్ ప్రభుత్వానికి పలు ముఖ్య సూచనలు చేసినట్టు తెలుస్తోంది. కాళేశ్వరం బాధ్యులపై క్రిమినల్ ప్రాసిక్యూషన్ చర్యలు తీసుకోవాలని సూచించినట్టు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టు అక్రమాలలో కేసీఆర్, హరీష్ రావు, ఈటెల రాజేందర్ ల పాత్ర ఉన్నట్టు తెలిపింది. కేసీఆర్, హరీష్ రావు ఆదేశాలతోనే ప్రాజెక్టు నిర్మాణం జరిగినట్టు కమిషన్ గుర్తించింది. ఇరిగేషన్ శాఖ పంపిన నివేదికలను పరిశీలించకుండానే ఆర్థికశాఖ గుడ్డిగా ఆమోదం తెలిపిందని కమిషన్ పేర్కొంది. నీటిపారుదలశాఖ, ఆర్థికశాఖలో భారీగా లోపాలు ఉన్నట్టు కూడా గుర్తించింది. పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ రేపు బ్రీఫ్ రిపోర్ట్ ఇవ్వనుండగా.. కేబినెట్లో చర్చించిన అనంతరం నివేదికను తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశ పెట్టనున్నట్టు తెలుస్తోంది.

## చేనేతలకు గుడ్ న్యూస్.. కేంద్రమంత్రి కీలక హామీ

చేనేత, వస్త్ర పరిశ్రమ భారతదేశ ఆర్థిక వ్యవస్థలో కీలకమైన భాగమైందని, దీని ద్వారా లక్షలాదిమందికి ఉపాధి లభించడంతోపాటుగా ఫారిన్ ఎక్స్ఛేంజ్ కూడా గణనీయంగా పెరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని వారం రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మాదాపూర్ శిల్పారామంలో హ్యాండ్లూమ్ డే ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. వ్యవసాయ రంగం తర్వాత ఎక్కువ ఉపాధి కల్పన చేనేత రంగంలోనే ఉందని, దాదాపు 5 కోట్ల మందికి ఈ రంగం ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తోంది. ఈ రంగాన్ని కేంద్రప్రభుత్వం మేకిన్ ఇండియా కార్యక్రమం ద్వారా ప్రోత్సహించింది. 5 ఎఫ్ స్ట్రాటజీని అమలు చేస్తోంది. ఫామ్ టు ఫైబర్, ఫాబ్రిక్ ,ఫ్యాషన్, ఫారిన్ మార్కెట్‌విజన్ తో కేంద్రం ముందుకెళ్తోందని దీంతో 11 ఏళ్లలో చేనేత రంగం ఏటేటా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. దేశ జీడీపీలో 2.3 శాతంగా ఉందని, పారిశ్రామిక ఉత్పత్తిలో 13 శాతం చేనేత రంగం నుంచే వస్తోందని, 12 శాతం ఎగుమతులు మన చేనేత రంగానివేనన్నారు. ఈ ప్రోత్సాహంతో చేనేత, వస్త్ర ప్రపంచంలో భారతదేశం ఆరవ అతిపెద్ద ఎగుమతి దారుగా ఎదిగిందన్నారు. 2023-24లో చేనేత రంగం ద్వారా రూ. 3లక్షల కోట్ల విలువైన ఎగుమతులు జరిగాయని, దీనిని 2030 నాటికి రూ.9 లక్షల కోట్లకు పెంచాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కృషిచేస్తోందని వెల్లడించారు. తెలంగాణకు చెందిన దాదాపు 20 మంది చేనేత కార్మికులు.. మన నేత కళను ఆస్ట్రేలియా, జర్మనీ, ఇటలీ, అమెరికా దేశాల్లో జరిగిన ఎక్స్‌పోల్లో ప్రదర్శించారు. దీంతో ప్రపంచ మార్కెట్ ఎలా ఉంది, మన వస్తువులను ఎలా ప్రమోట్ చేయాలనే విషయాలు స్థానిక చేనేత కార్మికులకు తెలుస్తాయన్నారు.

*** అంతర్జాతీయ చేనేత హబ్‌గా తెలంగాణ**

తెలంగాణ అంతర్జాతీయ చేనేత హబ్ గా రూపుదిద్దుకుంటోందని, ఇక్కడి నేత కళలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందన్నారు. మన దగ్గర ఉన్న 17వేలకు పైగా హ్యాండ్లూమ్స్, దాదాపు 48వేల నేతన్నలు, అనుబంధ కార్మికులు మన చేనేత రంగానికి గొప్ప ఆస్తులు అన్నారు. మన తెలంగాణ కళను అంతర్జాతీయం చేసిన మన చేనేత కార్మికులు మనందరికీ గర్వకారణమని, దీనిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు మన నేతన్నలను మన పెద్దన్న మోడీ ప్రోత్సాహం అందిస్తున్నారు. చేనేత రంగంలో అవసరమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టేందుకు కేంద్రం



సిద్ధంగా ఉందని, నేతన్నలు సమగ్రమైన ప్రణాళికతో వస్తే భారత ప్రభుత్వంతో మాట్లాడేందుకు తాను సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. దేశవ్యాప్తంగా 7 వరల్డ్ క్లాస్ లు ఇస్తే అందులో ఒకటి మన తెలంగాణకు కేటాయించారు. వరంగల్‌లో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్.. దాదాపు రూ.10వేల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించనుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 2 లక్షల మందికి ఉపాధి లభించనుంది. ఇది కాకుండా ప్రధాని మోడీ చొరవతో తెలంగాణలో 100 ఎలక్ట్రానికి జాక్‌క్వార్డ్స్ పంపిణీ జరిగిందని తెలిపారు. హ్యాండ్లూమ్ ల ఏర్పాటు, నేతన్నలకు ప్రోత్సాహం అందించేందుకు రూ.70 కోట్ల ముద్ర రుణాలు కూడా అందించామన్నారు. చేనేత రంగం పురోగతికి కేంద్రం అన్నిరకాలుగా అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఆర్థిక వ్యవస్థను నాశనం చేసింది

**: తుమ్మల**

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరోసారి బీఆర్ఎస్ పై విమర్శలు చేసారు. నేడు పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను గత బీఆర్ఎస్ ప్రభుత్వం నాశనం చేసిందని మండిపడ్డారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ఆర్థిక నష్టాలను పూడ్చడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని, ఆర్థిక క్రమశిక్షణను పాటించకుండా



అనవసర ఖర్చులు చేసారని అన్నారు. అవినీతి, అక్రమ ఆర్థిక విధానాలతో రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసిందని ఆరోపించారు. వాటిని సవరించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, గత ప్రభుత్వం విస్మరించిన సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామని మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు.

## రేపు బీఆర్ఎస్ నాయకుల 'ఛలో కన్నెపల్లి యాత్ర'

బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై మరో నిరసన కార్యక్రమానికి తెర లేపింది. బీఆర్ఎస్ పార్టీ లోని ముఖ్య నాయకులు రేపు ఛలో కన్నెపల్లి యాత్ర చేపట్టనున్నారు. గులాబీ పార్టీ మాజీ మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ నేతృత్వంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులంతా ఈ యాత్రలో పాల్గొననున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి కన్నెపల్లి పంప్ హౌజుల ద్వారా నీళ్ళు ఎత్తిపోసి.. ప్రాజెక్టులు, రిజర్వేయర్లు, చెరువులు నింపాలని గులాబీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రాష్ట్రవ్యాప్త పాదయాత్రలు చేయడానికి కూడా వెనుకాడబోమని పేర్కొన్నారు.





# గంటల పూలు... సీతాకోక చిలుకలు!

**చూడ్డానికి గంటల్లా... లాంతర్లలా కనిపించే ఫ్లవరింగ్ మేపల్ పూల మొక్క... పెంచుకునే ప్రదేశానికి కళ తెచ్చిపెడుతుంది. మరి దీన్ని మన ఇంటి ముందు నాటుకుంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటో తెలుసా?**




ఫ్లవరింగ్ మేపల్ మొక్క శాస్త్రీయ నామం అబుటిలాన్ పిక్టమ్. ఇది మాల్వేసి (మాలో) కుటుంబానికి చెందినది. భారతదేశంతో సహా ఉష్ణమండల, ఉప ఉష్ణమండల ప్రాంతాలలో అలంకార మొక్కగా ప్రాచుర్యంలో ఉంది. దీన్నే ఇండియన్ మాలో, చైనీస్ లాంతర్ అనే పేర్లతోనూ పిలుస్తారు. 24 సెం.మీ.ల పొడవు, ఐదు రేకలతో పొడవైన కాండాలపై వేలాడుతూ కనిపిస్తాయి. ఇవి దక్షిణ భారతదేశంలో ఏడాది పొడవునా వికసిస్తాయి. పసుపు, ఎరుపు, కాషాయం, తెలుపు... వంటి రంగుల్లో కనువిందు చేస్తాయి. పైన ముదురు ఎరుపు గీతలు పెయింట్ లుక్‌ని తెస్తాయి.

**సంరక్షణ ఇలా...**

గుబురుగా పెరిగే ఈ పూల మొక్క చక్కగా ఎదగాలంటే రోజూ 68గంటల సూర్యరశ్మి అవసరం. అది నాటుకునే ప్రదేశంలో గాలి బాగా వీచేలా చూసుకోవాలి. పొడిగా ఉండే సారవంతమైన నేలల్లో నాటుకోవాలి. ఆ మట్టిలో కాస్త ఇసుక, కంపోస్ట్ కలిపితే ఆరోగ్యంగా ఎదుగుతుంది. కొత్త కొమ్మలను గిల్లితే... పూలు ఎక్కువగా వస్తాయి. ఎండిపోయిన, చనిపోయిన కొమ్మల్ని ఎప్పటికప్పుడు తొలగించండి. మొక్క ఎదిగేటప్పుడు తప్పనిసరిగా 20:20:20 నిష్పత్తిలో ఎన్‌పీకే సమగ్ర ఎరువుని అందిస్తే పూలు నిండుగా పూస్తాయి.

**వ్యాధుల్ని అరికట్టాలంటే...**

తేమ ఎక్కువైతే ఈ మొక్కకు వేరు తెగులు వస్తుంది. అందుకే, చుట్టూ ఉన్న మట్టి పొడిగా అయ్యాకే నీళ్లు పోయాలి. తెల్లదోమ, ఆకుతొలుచు పురుగులు దీనికి పడతాయి. వాటి నివారణకు బేకింగ్ సోడా, సబ్బుద్రావణాన్ని ఉపయోగించండి. ఈ మొక్కకు ఔషధ గుణాలు ఎక్కువని... ప్రపంచ వ్యాప్తంగా ప్రాచీన వైద్య విధానాల్లో వాడుతుంటారు. పూలనూ తింటారు. సలాడ్లలో ఉపయోగిస్తారు. తేనె సమృద్ధిగా ఉండే ఈ పూలు హమ్మింగ్ బర్డ్‌లు, తేనెటీగలు, సీతాకోక చిలుకల్ని ఆకర్షిస్తాయి. తోట వైవిధ్యాన్ని మెరుగుపరుస్తాయి.



# పడకపోతే.. కలపకూడదట!

**మన నిత్య జీవితంలో పెరుగును చాలా వంటకాల్లో భాగం చేస్తుంటాం. అయితే కొన్ని పదార్థాలతో పెరుగును కలిపి తీసుకోవడం వల్ల కొంతమందికి పడకపోవచ్చని, అలాంటి సందర్భాలలో అలాంటి వాటికి దూరంగా ఉండడమే మంచిదంటున్నారు నిపుణులు.**

* చేపలు, పెరుగు.. ఈ రెండూ కలిపి తీసుకోకూడదన్న విషయం చాలామందికి తెలిసిందే! ఎందుకంటే ఈ రెండింటిలోనూ ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. తద్వారా అజీర్తి సమస్య తలెత్తుతుంది. అంతేకాదు.. ప్రొటీన్లు ఎక్కువగా ఉండే ఇతర మాంసాహారంతోనూ దీన్ని కలపకపోవడమే మంచిదంటున్నారు నిపుణులు.
* మినపప్పుతో చేసిన పదార్థాలను పెరుగుతో కలిపి తీసుకుంటే కొంతమందిలో విరేచనాలు, కడుపుబ్బరం.. వంటి సమస్యలొస్తాయట!
* నూనె పదార్థాలు, పెరుగు కలిపి తీసుకోవడం వల్ల కొంతమందిలో జీర్ణ ప్రక్రియ నెమ్మదిస్తుందని చెబుతున్నారు నిపుణులు. అలాగే ఈ కాంబినేషన్ కొందరిలో బద్ధకం, మగత వంటి వాటికి కారణమవుతుందట.
* పెరుగుతో తయారుచేసే రైతాలో ఉల్లిపాయలు వేయడం చాలామందికి అలవాటే! అయితే ఈ కాంబినేషన్ కూడా కొందరికి పడకపోవచ్చంటున్నారు నిపుణులు. ఈ రెండూ కలవడం వల్ల కొంతమందిలో జీర్ణ సమస్యలు, చర్మ అలర్జీలు వంటివి వచ్చే అవకాశాలున్నాయట!
* కాబట్టి ఆయా పదార్థాలను పెరుగుతో కలిపి తీసుకున్నప్పుడు ఏదైనా అసౌకర్యం అనిపిస్తే.. అలాంటి వాటికి దూరంగా ఉండడమే మంచిదన్నది నిపుణుల సలహా.



# అబ్రకదబ్ర... అందాల బొమ్మ ప్రత్యక్షం!

ఇంట్లో అలంకరణ కోసం రకరకాల షోకేస్ బొమ్మల్ని తెచ్చుకుంటాం. కానీ కొన్నాళ్లకు వాటిని మార్చి కొత్తవి పెడుతుంటాం. అలా కాకుండా ఒకే డెకరేషన్ ఐటమ్- కోరుకున్న బొమ్మలా మారిపోతే భలే ఉంటుంది కదా. ఆ ముచ్చట తీరాలంటే త్రీడీ హోలోగ్రాఫిక్ ఫ్యాన్ పేరుతో వస్తున్న ఈ డెకరేషన్ ఐటమ్‌ని కొనండి. సన్నటి స్టాండుతో ఉండే ఈ పరికరం స్విచ్ ఆన్ చేయగానే అక్కడ అందమైన బొమ్మ ప్రత్యక్షం అవుతుంది. మాయ చేసినట్టుగా గాల్లో వెలుగులీనే ఆ చిత్రాన్ని చూసినవారెవరైనా ఒక్క క్షణం ఆశ్చర్యంతో కళ్లింతలు చేస్తారంటే నమ్మండి. అక్కడ ఏమీ లేకపోయినా కలర్‌ఫుల్ త్రీడీ దృశ్యాన్ని చూపించడమే ఈ పరికరం గొప్పతనం. ఎల్ఈడీ లైట్లతో ఉండే దీంట్లోని సన్నటి రెక్కలు చాలా వేగంగా గిరగిరా తిరగడం వల్లే త్రీడీ బొమ్మ మన ముందు కనిపిస్తుంది. లైట్లూ, ఫ్యాన్ వేగమే ఆ ఇల్యుజన్‌కి కారణం. ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా దీన్ని ఆపరేట్ చేస్తూ నచ్చిన బొమ్మనూ, వీడియోనూ అందులో చూపించొచ్చు. అలంకరణలతో అతిథుల్ని అవాక్కయ్యేలా చేయాలనుకునేవాళ్లు ఈ హోలోగ్రామ్ ఫ్యాన్‌ని కొనుక్కోవచ్చు. దీంట్లో బొమ్మను బట్టి రకరకాల సైజులవీ అందుబాటులో ఉన్నాయి. చాలా సంస్థలు వినియోగదారుల్ని ఆకట్టుకోవడానికి వీటిని డిస్‌ప్లే వేదికల్లా ఉపయోగిస్తున్నాయి. అంతేకాదు, కొంతమంది పెళ్లి వేడుకల్లో వధూవరుల వీడియోల్నీ ఈ సరికొత్త సాంకేతికత ద్వారా ప్రదర్శిస్తున్నారు.






## ప్రపంచ రికార్డు సృష్టించిన జో రూట్...




భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరుగుతున్న ఐదో టెస్టు మ్యాచులో జో రూట్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో 6000 పరుగులు సాధించిన ప్రపంచంలోనే తొలి బ్యాటర్‌గా రూట్ నిలిచాడు. అంతకు ముందు 5000 పరుగుల ఘనత సాధించిన తొలి ఆటగాడిగా కూడా రూట్ నిలిచాడు. ప్రస్తుతం ఓవెల్ వేదికగా జరిగిన మ్యాచులో 60 పరుగులు చేయడంతో రూట్ ఈ ఘనతను సాధించాడు. WTC చరిత్రలో అత్యధిక పరుగులు: 1 జో రూట్ 69 టెస్ట్‌లలో 6006 పరుగులు చేశాడు. అలాగే రెండో స్థానంలో ఆస్ట్రేలియా బ్యాటర్ స్టీవ్ స్మిత్ ఉండగా.. అతను 55 టెస్ట్‌లలో 4278 పరుగులు చేశాడు. అలాగే 3వ స్థానంలో మార్నస్ లాబుస్చాగ్నే 53 టెస్ట్‌లలో 4225 పరుగులతో ఉన్నాడు. 4వ స్థానంలో బెన్ స్టోక్స్ 57 టెస్ట్‌లలో 3616 పరుగులు చేశాడు. 5వ స్థానంలో ఉన్న ట్రావిస్ హెడ్ 52 టెస్ట్‌లలో 3300 పరుగులు చేశాడు.

## తన రికార్డును గిల్ బ్రేక్ చేయకపోవడంపై గావస్కర్ ఏమన్నాడంటే..?




ఇంగ్లాండ్‌తో సిరీస్‌లో టీమ్‌ఇండియా సారథి శుభ్‌మన్ గిల్ సత్తా చాటుతున్నాడు. అటు కెప్టెన్‌గానే కాకుండా.. బ్యాట్‌తోనూ రాణిస్తున్నాడు. అయితే.. చివరి టెస్టులో అతడు కొద్దిలో ఓ భారీ రికార్డును చేజార్చుకున్నాడు. ఓ టెస్టు సిరీస్‌లో ఎక్కువ పరుగులు (774) చేసిన భారత బ్యాటర్ రికార్డు సునీల్ గావస్కర్ పేరిట ఉంది. దీనికి సమీపంలోకి వచ్చిన గిల్.. 20 పరుగుల దూరంలో నిలిచిపోయాడు. ఐదో టెస్టులో గిల్ రెండు ఇన్నింగ్స్‌ల్లో 22, 11 పరుగులు మాత్రమే చేశాడు. ఈ సిరీస్‌లో అతడు చేసిన మొత్తం పరుగులు 754కు చేరాయి. దీంతో టెస్టు సిరీస్‌లో ఎక్కువ పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో రెండో స్థానానికి చేరుకున్నాడు. ఇక తన రికార్డుకు శుభ్‌మన్ గిల్ దగ్గరగా వచ్చి.. అధిగమించకపోవడంపై గావస్కర్ స్పందించాడు. గిల్‌పై ప్రశంసలు కురిపిస్తూనే.. అతడిపై కెప్టెన్సీ భారం ఉందని గుర్తుచేశాడు. "ఈ విషయంలో నేను శుభ్‌మన్ గిల్ వైపే ఉంటాను. అతడు భారీగా పరుగులు సాధించాడు. అయితే.. కెప్టెన్సీ ఒత్తిడినీ ఎదుర్కోవాల్సి వచ్చింది. అప్పట్లో జట్టులో చాలా చిన్నవాడిని. నేను విఫలమైనా.. ఎవరూ పట్టించుకోరు. గిల్ విషయంలో అలా కాదు. ఆ 20 పరుగుల అంతరాన్ని చూడకండి.. అతడి ప్రభావాన్ని గుర్తించండి'' అని గావస్కర్ పేర్కొన్నాడు. అయితే గిల్ ఈ రికార్డును బ్రేక్ చేయనప్పటికీ.. గావస్కర్ పేరిట ఉన్న మరో రికార్డును అధిగమించాడు. కెప్టెన్‌గా ఒక సిరీస్‌లో ఎక్కువ పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. గావస్కర్ కెప్టెన్‌గా వెస్టిండీస్‌పై 197879లో జరిగిన సిరీస్‌లో 732 పరుగులు చేశాడు. ఈ రికార్డును గిల్ అధిగమించి.. మొత్తంగా ఈ జాబితాలో రెండో స్థానంలో నిలిచాడు. దీనిలో డాన్ బ్రాడ్‌మన్ (810) తొలి స్థానంలో ఉన్నాడు. ఇక తొలిసారి టెస్టు కెప్టెన్సీ బాధ్యతలు నిర్వర్తిస్తున్న గిల్‌కు ఇంగ్లాండ్‌తో సిరీస్‌ను సమం చేసుకోవడం ఎంతో కీలకం. చివరి టెస్టులో భారత్ ప్రత్యర్థి ముందు 374 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. రెండో ఇన్నింగ్స్‌లో బౌలర్లు సత్తా చాటితే విజయం భారత్‌దే.

### SGకి SG గిఫ్ట్‌లు..

ఇక మూడో రోజు ఆట ముగిసిన తర్వాత కెప్టెన్ శుభ్‌మన్‌గిల్‌ను సునీల్ గావస్కర్ కలిశాడు. గిఫ్ట్‌లతో కూడిన ఓ బ్యాగ్‌ను తీసుకొచ్చాడు. అందులో SG పేరుతో ఉన్న తన టీషర్ట్‌ను గిల్‌కు అందించాడు. దానితో పాటు సంతకం చేసిన క్యాప్‌నూ ఇచ్చాడు. ఇద్దరి పేరులో SG అక్షరాలు ఉన్న విషయం తెలిసిందే.

## చరణ్‌తో ఆగిపోయిన సినిమా.. స్పందించిన 'కింగ్డమ్' డైరెక్టర్



'మళ్లీ రావా', 'జెర్సీ' చిత్రాలతో టాలీవుడ్‌లో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు గౌతమ్ తిన్ననూరి. ఆయన, హీరో రామ్‌చరణ్ కాంబినేషన్‌లో సినిమా ప్రకటన వెలువడినా.. అది కార్యరూపం దాల్చలేదనే సంగతి తెలిసిందే. దీంతో, చరణ్‌కు చెప్పిన కథతోనే విజయ్ దేవరకొండ హీరోగా 'కింగ్డమ్' తెరకెక్కించారంటూ ఇటీవల ప్రచారం జరిగింది. ఆ రెండూ వేర్వేరు కథలని స్పష్టం చేసిన గౌతమ్.. చరణ్‌తో సినిమా ఆగిపోవడానికి కారణమేంటో ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. "సినిమాకు సంబంధించి ఓ పాయింట్‌ను రామ్‌చరణ్‌కు చెప్పా. ఆయనకు నచ్చింది. అదే ఐడియాతో కథ సిద్ధం చేశా. ఆయనకు అది సెట్ కాదేమో అని తర్వాత నాకే అనిపించింది. చరణ్‌తో సినిమా తెరకెక్కించడం ఎప్పుడో ఒకసారి లభించే అవకాశం కాబట్టి కంగారులో ఏదో ఒకటి తీయాలనిపించలేదు. అదే విషయాన్ని ఆయనకూ తెలియజేసి, మరో కథతో వస్తానని చెప్పా. ఆ స్టోరీ ఎప్పుడు పూర్తయితే అప్పుడు సినిమా చేస్తా. చరణ్, నేను తరచూ మాట్లాడుకుంటూనే ఉన్నాం'' అని తెలిపారు.

### ఆ కథను విజయ్ వినలేదు!

'పెళ్లి చూపులు' సినిమా విడుదలైన రోజు.. 'మళ్లీ రావా' స్టోరీ ఫస్ట్ వెర్షన్‌ను విజయ్ దేవరకొండకు చెప్పే ప్రయత్నం చేశా. 'పెళ్లి చూపులు' విజయోత్సాహంలో ఉన్న విజయ్ 'మళ్లీ రావా' కథను వినే పరిస్థితిలో లేరు. తర్వాత వింటానని చెప్పారు. ఆ తర్వాత ఇతర హీరోలూ 'మళ్లీ రావా'ను రిజెక్ట్ చేశారు'' అని గౌతమ్ గుర్తుచేసుకున్నారు.

### 3 రోజుల్లో రూ.67 కోట్లు

ఎమోషన్, యాక్షన్ మిళితంగా గౌతమ్ తెరకెక్కించిన 'కింగ్డమ్' జులై 31న విడుదలైంది. మూడు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ.67 కోట్లు (గ్రాస్) వసూలు చేసిందని నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ వెల్లడించింది.

# సినిమా

## అతడితో డేటింగ్ మిస్సయ్యా!



ఈషా గుప్తా.. టాప్ మోడల్.. ఫ్యాషనిస్ట్‌గా సుపరిచితురాలు. మహేశ్ భట్ తెరకెక్కించిన జన్నత్ 2 మూవీలో ఇమ్రాన్ హష్మీ సరసన నటించి బాలీవుడ్‌లో అడుగు పెట్టి పలు భారీ చిత్రాల్లో నటించింది. ఆమె సూటిగా మాట్లాడుతుంది. ఘాటైన స్టేట్‌మెంట్లతో కొన్నిసార్లు వార్తల్లో నిలిచింది. వీటన్నింటినీ మించి సోషల్ మీడియాలో ఫొటోషూట్లతో అభిమానులను అలరిస్తూ ఉంటుంది. బికినీలు, స్విమ్ సూట్లతో చెలరేగడంలో ఈమె ప్రత్యేకతే వేరు. ఇక ఈషా గుప్తా డేటింగ్‌ల గురించి అంతగా సమాచారం లేదు. కానీ గతంలో క్రికెటర్ హార్ధిక్ పాండ్యాతో కొంతకాలం డేటింగ్‌లో ఉందని వార్తలు వచ్చాయి. అయితే ఆ వార్తలను ఆమె కొట్టి పారేసింది. రెండు నెలల పాటు తాము మాట్లాడుకున్నామని, డేటింగ్ చేశామని అనుకోలేదని క్లారిటీ ఇచ్చింది. అంతటితో ఫుల్‌స్టాప్ మాత్రం పెట్టకుండా బిజీ షెడ్యూళ్ల కారణంగా దూరమయ్యామని లేదంటే.. డేటింగ్ చేసేదానినేమో అని చెప్పుకొచ్చింది. గత ఐదేండ్లుగా స్పానిష్ మోడల్ మాన్యుయెల్ కాంపోస్ గుల్లార్‌తో డేటింగ్‌లో ఉన్న విషయాన్ని మాత్రం ధ్రువీకరించింది. ఇక ఆమె నటనా కెరీర్ అంతంత మాత్రంగానే ఉంది. 2019లో టోటల్ ధమాల్ తర్వాత పెద్దగా ఆఫర్లు ఏవీ లేవు. ప్రస్తుతం దేశీ మ్యాజిక్ అనే సినిమాలో నటిస్తోంది. బుల్లితెర షోలతో బిజీ అయ్యేందుకు ప్రయత్నం చేస్తోంది.



## ఆరోగ్యం కోసం



డార్లింగ్ ప్రభాస్ నటించిన భారీ యాక్షన్ మూవీ 'సాహో'లో బ్యాడ్ బోయ్ సాంగ్ అభిమానుల ఫేవరేట్ పాటలలో ఒకటిగా ఉన్న విషయం తెలిసిందే. దానికి కారణం ఆ స్పెషల్ సాంగ్‌లో గ్లామరస్ క్వీన్ జాక్విలిన్ ఫెర్నాండెజ్ అందాల ఆరబోత, టీజింగ్ ఎక్స్‌ప్రెషన్స్, కవ్వించే యాటిట్యూడ్. ఆ తర్వాత ఈ భామ కేవలం బాలీవుడ్‌కే పరిమితం అయింది. ఇటీవల రిలీజైన హౌజ్‌ఫుల్ 5లో కనిపించింది. తర్వాత మరో భారీ ఫ్రాంచైజీ చిత్రం వెల్ కం టు ది జంగిల్‌లోనూ కనిపించనుంది. తెలుగు, తమిళంలో అవకాశాలు మాత్రం లేవు. అయినా సరే సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి అంతకంతకు ఫాలోయింగ్ పెరుగుతోంది. తాజాగా అ అమ్మడు తన్ టోన్డ్ ఫిజిక్‌ని ఎలివేట్ చేస్తూ పోల్ డ్యాన్స్ చేసిన వీడియోను షేర్ చేయగా.. ఆ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. వైట్ క్రాప్డ్ టాప్ బ్లాక్ స్కర్ట్ ధరించి అద్భుతంగా కనిపించింది. జాక్విలిన్ ఫెర్నాండెజ్ స్వతహాగా ఫిట్నెస్ ఫ్రీక్. పోల్ డ్యాన్స్‌తో ఫిట్‌గా ఉండేందుకు చాలా ప్రాక్టీస్ చేస్తోంది. ఫిట్నెస్‌తోనే మానసిక ప్రశాంతత సాధ్యమని నమ్మే ఈ భామ.. ఆరోగ్యం కోసం ఆధ్యాత్మిక ప్రయాణం అని వెల్లడించింది.



శ్రీముఖి ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక అద్భుతమైన ఫోటోను షేర్ చేసింది. ఆమె ముదురు ఆకుపచ్చ వెల్వెట్ డ్రెస్‌లో అందంగా కనిపించింది, పైన మెరిసే వివరాలు ఉన్నాయి. ఆమె నలుపు రంగు స్టోరేజ్ బాక్స్‌పై నమ్మకంగా కూర్చుని, చక్కదనంతో పోజులిచ్చింది. ఆమె గోళ్లు ప్రకాశవంతమైన ఆకుపచ్చ పాలిష్‌తో ప్రత్యేకంగా నిలిచాయి.

## ఫ్యామిలీ ప్యాక్..

ఏ రంగంలోనైనా వారసత్వం మనకు కనిపించే అంశాల్లో ఒకటి. సినిమాల్లో ఇది కాస్త ఎక్కువగా ఉంటుంది. సౌత్‌లో ఓ ఫ్యామిలీ నుంచి ఏకంగా ఏడుగురు హీరోయిన్లు, ఓ డైరెక్టర్, ఓ కెమెరామెన్ ఇండస్ట్రీకి వచ్చి ప్రత్యేక గుర్తింపు దక్కించుకున్నారు. సౌత్ ఇండస్ట్రీలో డ్రీమ్ గర్ల్ అని పిలిపించుకున్న ఫస్ట్ స్టార్ టీఆర్ రాజకుమారి కుటుంబానికి ఆ ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆమె నాయనమ్మ పాపులర్ కర్ణాటిక్ సింగర్. ఆమె సంతానమే ఆ తర్వాత కోలీవుడ్ ఇండస్ట్రీలో తమదైన ముద్ర వేయగలిగారు. ఈ కుటుంబం నుంచి ముందుగా ఎస్‌పీఎల్ ధనలక్ష్మి.. పార్వతి కళ్యాణం మూవీతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. తర్వాత ధనలక్ష్మి సోదరి తమయంతి కొన్ని సినిమాల్లో హీరోయిన్‌గా నటించింది. ఆ తర్వాత ధనలక్ష్మి సోదరి కూతురు రాజయ అలియాస్ రాజకుమారి దేవయాని మూవీతో ఇండస్ట్రీకి పరిచయం అయింది. రాజకుమారి కోడలు కుశల కుమారి కూడా పలు సినిమాల్లో హీరోయిన్‌గా నటించింది. ధనలక్ష్మి కూతుళ్లు జ్యోతిలక్ష్మి, జయమాలిని ఆ తర్వాతి తరం హీరోయిన్లుగా ఇండస్ట్రీలోకి వచ్చి తమ గ్లామర్‌తో మంచి డ్యాన్స్‌లు చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. జ్యోతిలక్ష్మి 300 సినిమాలు చేయగా, జయమాలిని 500 సినిమాల్లో నటించి రికార్డ్ సృష్టించారు. ఈ ఫ్యామిలీ నుంచి ఆఖరి తరంగా జ్యోతి మీనా ఎంట్రీ ఇచ్చింది. జ్యోతి మీనా తండ్రి కెమెరా మెన్‌గా పని చేశాడు.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.